అమృతాంజనేవారి
తామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

Regd No M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం 46 సంచిక 32

అమృతాంజనము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

సోమవారం 4-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నా పైసా

పాకిస్తాన్ చుక్కానిలేని పడవగ తయారైంది

సైనిక పరిపాలనపై కరాచీ న్యాయవాది సంఘాధ్యక్షుని బహిరంగ విమర్శ

సమితి సభ్యత్వానికి చైనా హక్కు

టిబెట్‌పై దురాక్రమణ మూలంగా కోల్పోలేదు

పారిస్, మే 2: టిబెట్‌లో దురాక్రమణ జరిపినంతి మాత్రాన సమితిలో స్థానంసంపాదించే హక్కు చైనాకున్నదనిలేదనిభారతరాయబారి శ్రీ యం. జి. చాగ్లా నేడు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. చైనాకు ప్రస్తుతంపుఇవ్వడం అనేది యదార్థాలబట్టి జరగాలి గాని సైనికసూత్రాలు కాదని మూవో అధ్యక్షత్వనగల పార్టీయే నిజానికి చైనాప్రభుత్వమని ఈయదార్థాన్ని పట్టిపుచ్చడం అవివేకమని కామన్వెల్త్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ అన్నారు. చైనా చైనాకు సమితిలో స్థానంఇవ్వకపోతే టిబెట్‌లో జరిగినదాన్ని ముందుగా నిరోధించడానికి ఏవిధంగానూ వీలు కలిగేదికాదనికూడా చెప్పారు. రెండు శక్తివంతమైన రాజ్యాలు అమెరికా, రష్యాలు, పాటిస్తున్న ప్రచారానికి ఎటూ తలవొగ్గనివిధంగా భారతదేశం తన విదేశ విధానాన్ని రూపొందించుకుంటూ ఉండగలదని వివరించారు.

టిబెట్ శరణార్థుల్లో దలైలామా మంత్రులు

తేజ్‌పూర్, మే 2: ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతంలోని కామెంగ్ డివిజన్‌లో ప్రవేశించిన టిబెటన్ శరణార్థులలో దలైలామా మంత్రులు బంధువులు, టిబెటన్ ప్రముఖులు, ఉన్నతాధికారులు ఉన్నట్లు నేడు తెలిసింది. శరణార్థులసంఖ్య 7 వేలకు చేరింది.

మిస్సమారీలద్ద ఒక శిబిరాన్ని వీరి కోసం ఏర్పాటుచేస్తున్నారు. బొండిలా తవాంగ్, ప్రాంతాలకు మంగులు మొదలయినవి పంపించారు. అస్సాం పోలీసు శాఖ అధ్యక్షుడు ఒకఆఫీసర్ లేని కేంద్రం కూడా మిస్సమారీలో ఏర్పాటు పనిచేస్తున్నది. షిల్లాంగ్, న్యూఢిల్లీ, తేజ్‌పూర్‌లతో ఈ కేంద్రానికి సంబంధం నడిపారు.

హెండూరాస్ విముక్తి

గౌటిమాలా అధ్యక్షుని హెచ్చరిక

టెలిడ్, మే 2: బ్రిటిష్ హండూరాస్‌పై బ్రిటిష్ దాడిచేస్తారని ప్రజలు నిర్బంధాన్ని, దౌర్జన్యాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగావాలని గౌటిమాలా అధ్యక్షులు ప్రెసిడెంట్ రోడిమోలో మాట్లాడుతూ ఒక హెచ్చరిక చేశారు. హండూరాస్ ప్రజలకు గవర్నరు బదులు ఒక "పైలట్‌గోరోకాజని విమర్శించారు.

ఎన్నికలు, రాజ్యాంగము అత్యవసరమని విజ్ఞప్తి

ప్రజలింకా మూఢులేనని, ఎన్నికలు ఇప్పట్లో అసాధ్యమని మంత్రి జవాబు

కరాచీ, మే 2: కరాచీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జస్. హెచ్. లారీ నేడు పాకిస్తాన్‌లో సైనిక పరిపాలనను గట్టిగా విమర్శించడమేగాక, దేశానికి ఒక రాజ్యాంగము, ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వము లేకపోవడంవల్ల, దేశం అంతా చుక్కానిలేని పడవలాగా తయారైపోతోందని హెచ్చరించారు.

రాజ్యాంగంలేని రాజ్యం, చుక్కానిలేని పడవలాంటిది. ఆ పడవ ఎటుపడితే అటే పోతుంది. పడవలో వున్నవాళ్లు ఎంత సమర్థులైనా, అది గాలివాటాన్నిబట్టే పోతూవుంటుంది"

కరాచీ బార్ అసోసియేషన్ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మాన్సూర్ ఖాదిర్‌కు సన్మానం చేసింది. ఆసన్మాన సభలో శ్రీ లారీ మాట్లాడారు. శ్రీ లారీ ఈ ప్రసంగాన్ని పాకిస్తాన్ అంతరంగికశాఖా మంత్రి లెఫ్టినెంట్ జనరల్ కే. ఎం. షేక్, మాజీ ప్రధానమంత్రులలో ఒకరైన శ్రీ చుంద్రీగర్, మాజీ న్యాయమంత్రి శ్రీ ఫజ్లూర్‌రహమాన్‌లు గూడా విన్నారు.

శ్రీ లారీ తమ ప్రసంగంలో ప్రస్తుత పాక్ ప్రభుత్వాన్ని, పరిపాలనను ఇంకా ఇట్లా విమర్శించారు. దేశంలో ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తయ్యేదాకా, దేశంలో ఎన్నికలు జరగవని ప్రభుత్వం అంటోందంటే, రాజకీయ కార్యకలాపాలవల్ల సంస్థరణలకు దెబ్బతింటాయని చెప్పడంలో సమానంగా వుంది. ఈ వాదాన్ని మేము ఆమోదించలేకుండావున్నాము. ప్రజలకోసం ప్రభుత్వం చేసే పనులవల్లనే అంతా పనిజరిగిపోతుందంటే, అది సరియైనవాదం కాదని చెప్పడానికిగూడా మేము ధైర్యం వహిస్తున్నాము. ప్రభుత్వం ఏమి పనులుచేసినా, రాజకీయమైన చైతన్యం లేకపోతే, ఆ పనులన్నీ వ్యర్థాలయిపోతాయి. రాజకీయ కార్యకలాపాలంటూ సాగుతూవుంటే, ప్రజలకు దృఢనిర్మాణ కార్యాలను గురించి తెలియజేయడము, వారిని ఆ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయడము సాధ్యమవుతుంది. అప్పుడు ఆ చేసిన పనులు చరితార్థం అవుతాయి.

"ఇప్పుడు ఎన్నికలు జరిపితే, ప్రతిష్టకోల్పోయిన రాజకీయ వేత్తలు తిరిగి రంగంలో ప్రవేశిస్తారని ప్రభుత్వం అంటోంది. యీ మాట అనడం, నిజంగా, ప్రజల ఇంగితాన్ని అవమానపరచడమేనని మేము భావిస్తున్నాము. ప్రతిష్టను కోల్పోయిన రాజకీయ వేత్తలు ఎన్నికలకు నిలిచి, రంగంలో ప్రవేశించలేరు. తంతులు తతంగాలు చేసి, కుట్రలు కుమ్మక్కులుచేసి, అధికారాల్లోకి వచ్చారు. అప్పుడు దేశాధిపతులుగా వున్నవారుగూడా వారితో కుమ్మక్కయినారు. అదికాక, ఇంతవరకు ఈ దేశంలో సరియైన అఖిల పాకిస్తాన్ ఎన్నిక అంటూ ఎప్పుడూ జరగలేదు. పరోక్షపు ఎన్నికలు పెట్టి, పెద్దలంతా పెద్ద పెద్ద నాటకాలు ఆడారు. వయోజన ఓటింగు పద్ధతిని అనుసరించి పరిస్థితిగల ఎన్నికలు జరిగినప్పుడే ప్రజల అభిప్రాయం ఏమిటో తెలుస్తుంది.

"ఇప్పుడు దేశం భవిష్యత్ రాజ్యాంగాన్నిగూర్చి నానా భావాలు బయటికి పదిలిపెడుతున్నారు. ఈ రాజ్యాంగాన్ని నిర్మించడానికి ఏమి చెయ్యాలో, ఓటింగు పద్ధతి, నియోజక వర్గాల ఏర్పాట్లు, ఎట్లా వుండాలో, పాకిస్తాన్ నిర్మాణతీరే నిర్ణయించి వున్నారని మేము భావిస్తున్నాము. ఇప్పుడు ఆ ఏర్పాట్లను కాదనే వాళ్లు బయలుదేరుతున్నారంటే, దాని అర్థం ఒక్కటే. ఈ మాట్లాడేవాళ్లు రాజకీయమైన నీతికి ద్రోహం చేస్తున్నారు. పాకిస్తాన్ నిర్మాతలు ఇచ్చిన వాగ్దానాలను కొలరాచి పారవేస్తున్నారు. 1949 మార్చి 12 నాడు ఆదే రాజ్యాంగపరిషత్తు, పాకిస్తాన్ రాజ్యాంగం ప్రధాన సూత్రాలనుఆమోదించింది: పాకిస్తాన్ ప్రథమ ప్రధానమంత్రి శ్రీ లియాఖతాలీఖాన్ ఆ లక్ష్యాల తీర్మానాన్ని ఆ సభలో ప్రతిపాదించారు. ఆ సభ ఆ తీర్మానాన్ని ఆమోదించింది.

"ఆ తీర్మానంలో వున్న ప్రకారం అయితే, పాకిస్తాన్ ప్రజలచేతి ఎన్నుకొనబడిన రాజ్యాంగ పరిషత్తు, పాకిస్తాన్‌కు రాజ్యాంగాన్ని తయారుచేయవలసి వుంటుంది. ప్రజలయొక్క ప్రతినిధులచేత ఈ దేశం రాజ్యవ్యవహారాలు నడపబడవలసి వుంటాయి. ఆ తీర్మానంలో ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, సమానత్వం, సమాసము, సమాజన్యాయం, మొదలైన ధర్మాల సంగతి గూడా వుంది. ప్రజలకు వాక్ స్వాతంత్ర్యాది ప్రధానమైన హక్కులు ప్రసాదింపబడవలసి వుంటుంది. అంతేగాక, న్యాయశాఖకు స్వతంత్ర ప్రతిపత్తిని ఆ తీర్మానం కుర్తించింది.

"రాజ్యాంగాన్ని తయారుచేయించి దాన్ని జనవాక్యానికి పెడతామంటున్నారు. ఇదిపూర్తిగా అర్థంలేనిమాట. అటువంటి జనవాక్యంలో, ఆ తీర్మానైనది రాజ్యాంగమా, లేకపోతే సైనికపాలనమా? అనేకదా ప్రజలను కోరేది! అప్పుడు ఆ రాజ్యాంగం ఎటువంటిదయినా, ప్రజలు అదే కావాలంటారు. అంటే, ఆ రాజ్యాంగాన్ని బలవంతంగా ప్రజలచేత్తిని రుద్దినట్లువుతుంది.

"పాకిస్తాన్ ధర్మానుసారి పరిపాలనం జరగడం విషయంలో న్యాయవాదులు మంచిఆసక్తి చూపిస్తున్నారు. అయితే ధర్మానుసారి పరిపాలనం అంటే, అధికారంలో ఉండేవాళ్ళు అడుపాదడపా జారీచేస్తూవుండే ఉత్తరువులను, శాసనాలను పాటిస్తూవుండడం ఎప్పుడూకాదు. ధర్మానుసారి పరిపాలనం అంటే, రాజ్యంలో సర్వాధికారాలను ఒకధర్మాన్ని అనుసరించి, ఆ ధర్మం పేరుమీగుగా కొనసాగుతూవుండాలని అర్థం. అంతేకాక, ఆ ధర్మం మానవుని

(3-వ పేజీ చూడుడు)

అదనపు భూములమీద పంచాయతీల పెత్తనం

పంటమీదనే సేద్యపు సహకార సంఘాల సభ్యుల హక్కు

కొవ్వూరు, మే 2: కరిపు ప్రమాణానికి మించి అదనంగా ఉండే భూమి సేవాసహకార సంఘాలద్వారా పంచాయతీల నిర్వహణలోకి పోతుందని ఇటువంటి భూములలో పండే పంటపై మాత్రమే సేవాసహకార సంఘాల సభ్యులకు హక్కుఉంటుందికానీ, భూములపైకాదనీ అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివరించారు.

మొన్నకొవ్వూరు పంచాయతీ కరపునఅభ్యర్థుడు శ్రీకోదూరి కృష్ణారావు సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానంగా పైనవివరించిన సంగతిని అఖిలభారత కాంగ్రెసు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చెప్పారు. పంచాయతీలకు సంక్రమించనున్న అధికారాలనూ బాధ్యతలనూ వివరించి. కొత్త బాధ్యతల నిర్వహణకు శక్తివంతమైన పంచాయతీలేర్పడి నిష్పక్షికంగా వ్యవహరించడం అవసరమన్నారు. గరిష్ట ప్రమాణానికి మించిన భూమిని సేవాసహకార సంఘాలద్వారా పంచాయతీలు నిర్వహించవలసి ఉంటుందనీ, ఈ కార్యక్రమం నిర్వహణం ప్రజల సహకారం సమం కూర్చుకోవాలనీ శ్రీ సత్యనారాయణరాజు అన్నారు. అధికారభాష సంగతి ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలుమాత్రం హిందీలో జరుగుతివన్నారు.

కొవ్వూరు స్టేషనులో మెయిల్ జనతాఎక్స్‌ప్రెస్ నిలిచే విషయమై తెలుయత్నం చేస్తానన్నారు.

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోదూరి కృష్ణారావు, కార్యనిర్వహణ ఉద్యోగి శ్రీ ఎమ్. అప్పారావు శ్రీ సత్యనారాయణరాజుకు స్వాగతం చెప్పారు.

శ్రీ మెహర్ బాబా కేంద్రం తరపున శ్రీ సత్యనారాయణరాజుకు శ్రీ పాలకోడేటి రామలింగేశ్వరరావు స్వాగతం చెప్పారు.

న్యూఢిల్లీ, మే 2: మద్రాసులో ప్రముఖ సమాజ సేవకురాలు శ్రీమతి రామచంద్రన్‌ను కాంగ్రెసు కార్యవర్గం సభ్యురాలుగా నియమించినట్లు అఖిల భారత కాంగ్రెసు కార్యాలయం ప్రకటించింది. ఇంకో యిద్దరిని నియమించవలసివుంది. మొత్తం సభ్యుల సంఖ్య 21.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సిబ్బంది కరవుభత్యం రు 6 లు ఇవ్వాలని రిజిస్ట్రారు వుత్తర్వు

హైదరాబాదు, మే 2: జీతం, కరవుభత్యం కలిపి రెండువందల రూపాయలకు మించని ఉద్యోగులందరికీ నగర కరవుభత్యం రు 6 లు చెల్లించాలని ఉస్మానియావిశ్వవిద్యాలయం రిజిస్ట్రారు వుత్తర్వుచేశారు. ఈ వుత్తర్వు జనవరి నుండి అమలు జరుగుతుంది.

భారతజాతీయ కార్మిక కాంగ్రెసుకు అనుబంధించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగుల యూనియన్ వేతనాభివృద్ధికోసం ఆందోళన చేస్తున్నారు. ఇంతకుపూర్వం 44 రోజులు సమ్మెకూడా చేశారు.

కొత్తపేట ఉపఎన్నిక

అరుగురిచే అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు

అమలాపురం, మే 2: కొత్తపేట నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసన సభకు జరగనున్న ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎమ్. వి. సుబ్బరాజు, భద్రత అభ్యర్థిగా శ్రీ పి. సత్యనారాయణరాజు ఎన్నికోద్యోగికి అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేశారు. కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, కాపలా అభ్యర్థిగా శ్రీ ఆర్. రామమూర్తి అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేశారు. భారతీయ జనసంఘం అభ్యర్థిగా శ్రీ భమిడిపాటి వెంకటరత్నం, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ వాసంశెట్టి వీరన్న అభ్యర్థిత్వ పత్రాల దాఖలు చేశారు. అభ్యర్థిత్వ పత్రాల పరిశీలన ఈ నెల 8 న జరుగుతుంది. అభ్యర్థిత్వ పత్రాల ఉపసంహరణ ఈ నెల 8 న జరుగుతుంది. రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతి కారణంగా ఈ ఉపఎన్నిక జరగవలసి వచ్చింది. (స్వ.వి.)

హైదరాబాదు, మే 3: ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టు పార్టీ వార్షిక సమావేశం ఈ నెల 31 వ తారీఖు మొదలు తెనాలిలో జరుగుతుంది.

శ్రీ లాలాలజపతిరాయ్ గ్రంథముల వ్రాతప్రతులను న్యూయార్కు గ్రంథాలయంవారు భారతదేశానికి బహూకరించారు. మన రాయబారి శ్రీ చాగ్లా ఆ గ్రంథాలయానికి వెళ్లి ఆ గ్రంథాలను పుచ్చుకున్నారు. ఇప్పుడు వీటిని భారత జాతీయ గ్రంథాగారంలో భద్రపరుస్తారు.

పదిమందిని చంపిన సరరూప రాక్షసుడు!

హైదరాబాదు, మే 3: భూసమ్మ అనే ఆ విడకు వైద్యం పేరుతో విషం కలిపిన మాత్రను ఇచ్చి చంపాడన్న అనుమానంపై లింగడు అనే అతనిని హైదరాబాదు సిటీపోలీసు క్రైంబ్యాంచివారు కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ లింగడు కొంచెం గ్రంథసాంగుడుగా తెలుస్తోవది. మాంత్రికునినీ, భూతవైద్యుడనని చెప్పుకుంటూ వుంటాడు. ఈ మాంత్రికుడు, భూతవైద్యులు పేరుతో ఇతను ఇంతవరకు పదిమందిని విషమాత్రలు ఇచ్చి చంపినాడని పోలీసుల ఆ చూకీలో వుంది.

ఈమధ్య లింగడు బాధమ్మకు ఈ వైద్యంచేశాడు. మాత్రి వేసుకున్నంటనే ఆమె స్పృహలేక్పి పడిపోయింది. వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. కాని లాభంలేకపోయింది. అక్కడ ఆమె మరణించింది.

లింగడు అయిపు లేకుండా అదృశ్యమైనాడు. పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ హనుమంతరావు నాయుడు వలవేసినట్లు అతనికోసం గాలింపు ప్రారంభంచేయించారు. రాజధానినుండి పారిపోకముందే అతనిని వేటాడి పోలీసులు పట్టుకున్నారు.

ఈ లింగడు జీవితాన్నిగూర్చి పరిశోధనచేసి పోలీసులు కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకోగలిగారు. హైదరాబాదు సల్లాండ్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఇతని వైద్యం మూలంగా 10హత్యలుజరిగాయనీ అహత్యాలకు ఇతనే బాధ్యుడనీ పోలీసులు తెలుసుకున్నట్లు తెలుస్తున్నది.

లింగని పాలపడ్డట్టు పోలీసులు భావిస్తున్న వారిలో అధికులు కొప్పుకులానికి చెందిన వారని తెలుస్తున్నది. ఈ కులం వారు బండిదగలు ఎక్కువగా పెట్టుకుంటూవుంటారు. దీనితో నుంచున్నేహం కుగుర్చుకొని వల్లి వారిచేత ఈమాత్రలు మింగించి హతమార్చినట్లు కొనేస్తూ వుంటాడని తెలుస్తున్నది.

భారతదేశం అభివృద్ధి ప్రణాళికలకు అధికంగా పశ్చిమరాజ్యాల సహాయం

అమెరికన్ అనధికార ప్లానింగ్ బృందం సిఫార్సు

వాషింగ్టన్, మే 2: భారతదేశం అభివృద్ధిప్రణాళికలకు పాశ్చాత్యరాజ్యాలు ఇతోధికసహాయం ఇవ్వడం అవసరమని పాశ్చాత్యదేశాలతాలూకు ప్రైవేటు ప్లానింగు బృందం సూచించింది.

దీనిని అమెరికాలోని వ్యాపారస్థులు, కార్మికులు, వ్యాపారస్తులు, ఇతర వృత్తులవారు కలిసి ఏర్పాటు చేసుకున్నారు.

ఈబృందం తమ నివేదికలో ఇట్లా వ్రాశారు: భారతదేశానికి సహాయం చెయ్యకపోతే, అక్కడ నియంతృత్వ (టోటలిటేరియన్) పద్ధతులపట్ల అనురాగం పెరుగుతుంది. తగినంత ధనంలేక పోవడంవల్ల భారతదేశం రెండోప్రణాళిక లక్ష్యాలను గూడా తగ్గించుకోవలసి వచ్చింది. రష్యావారికి కొన్ని ప్రాజెక్టులలో సహాయంచేస్తోంది. ఆ ప్రాజెక్టులను గూర్చిన పని నిర్విఘ్నంగా సాగుతోంది. ముఖ్యంగాభారీపరిశ్రమల నిర్మాణానికిరష్యా సహాయం ఇస్తోంది. ఇంతవరకుకమ్యూనిస్టు దేశాలకుభారతదేశానికి ఏ విధంగానైనా సరే 8250 లక్షల డాలర్ల దాకా సహాయంచేశాయి. 500 మందికి పైగా రష్యన్ సాంకేతికులు భారత దేశంలో పని చేస్తున్నారు. అట్లాగే భారతీయులు గూడా రష్యాకు పోయి పనులు నేర్చుకువస్తున్నారు. ఈ అన్ని కారణాలవల్ల రష్యాతో భారతదేశం వ్యాపారం పెరుగుతోంది. కమ్యూనిస్టు దేశాలమధ్య, భారతదేశం మధ్య వస్తుకవాణిజ్యాలు అధికమవుతున్నాయి.

"అగిగిన రెండు సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధిగతి మందగించింది. ఈ రెండు సంవత్సరాలలోను పెట్టుబడులయితే బ్రహ్మాండంగా పెట్టారుగాని, జాతీయ ఆదాయం మాత్రం ఆదామాషాను పెరగలేదు. ఇది ప్రభుత్వ రంగం సంగతి. ఈ రంగం నానా అగచాట్లలోనవుతోంది. కాని ప్రైవేటు రంగం సంగతి అట్లా కాదు. ఆరంగంలో పనులన్నీ నల్లేరుమీద బండినడకగా సాగిపోతున్నాయి. అయితే ప్రభుత్వం ఒత్తిడివల్ల ఈరంగం కొంత దెబ్బతింటే తేలికచ్చు. ఇట్లా ఈ రెండురంగాలు దెబ్బతింటే, కమ్యూనిస్టులు బాగుపడతారు. వారి ఆశలు నెరవేరుతాయి.

భారతదేశంలో కమ్యూనిస్టులను తలఎత్తకుండా చెయ్యాలంటే, ఈ ప్రణాళికలకు పాశ్చాత్య రాజ్యాలు గట్టిగా సహాయంచెయ్యాలి. ముఖ్యంగా అమెరికా ఇందుకు పూనుకొని, కొన్ని కొన్ని కార్యక్రమాలలో సన్నిహిత సంబంధం పెట్టుకొని, వాటిని నడిపించాలి. భారతదేశంలో జాయకుల భావాలన్నీ పాశ్చాత్య దేశాల భావాలే. పాశ్చాత్య దేశాల సంప్రదాయాలనే వారు అనుసరిస్తున్నారు. ఈ విషయాన్ని గూడా మనం గమనించాలి. టోటలిటేరియన్ భావాలనుంచి,వారిని, ఈ పాశ్చాత్య వారధ్యమే దూరం చేస్తున్నది."

అంతరాళ యాత్రికులకు ప్రాణాయామ శిక్షణ

రష్యాలో భారతయోగుల కృషి

మాంట్రియల్, మే 2: రష్యన్ అంతరాళ యాత్రికులకు ప్రాణాయామంలో భారత దేశంయోగుల శిక్షణ ఇస్తున్న విషయాన్ని శ్రీ పరమానంద్ ఎస్. మెహ్రో నేడు ఇక్కడ వెల్లడిచేశారు.

శ్రీ మెహ్రో బాంబాయిలో పుస్తకాల వర్తకులు. పుస్తకాలు ప్రకటిస్తూ వుంటారు. ఆయన ఇప్పుడు ప్రపంచ పర్యటన చేస్తూ ఇక్కడి వచ్చారు.

ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ, ప్రాణాయామంలో ప్రవీణులైనయోగులు 6 నెలల క్రిందట రష్యాకు బయలుదేరి వెళ్ళినట్లు తెలియజేశారు.

జనీవా సభనుగూర్చి బ్రిటిష్ ప్రధాని ఆశలు

గాస్కెల్ ప్రసంగం

గ్లాస్కో, మే 1: జనీవాసభలో పశ్చిమాలోని ప్రాచ్యత్వము రాజ్యాల ప్రతినిధులు ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొని సత్యంగా వ్యవహరించగలరని తాను ఆశిస్తున్నట్లు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డు మాక్మిలన్ నేడు ఇక్కడ వివరించేశారు.

ఇది ఇట్లా జరగాలి అంటే ఈసమావేశములు కొంచెం దీర్ఘకాలం జరగవలసి వుంటాయని అయినా ఫలితం కన్నిస్తే ఫరవాలేదని అన్నారు.

ఈ సందర్భంలో ఆసియా పాశ్చాత్య విదేశాంగ మంత్రులు పారిస్‌లో సమావేశమై కొనసాగించిన సంతాపాలను, కుదుర్చుకున్న ఏర్పాట్లను మెచ్చుకున్నారు.

జనీవాలో అయినతర్వాత అధినాయక సమావేశం జరగవలసి తాము ఆశిస్తున్నామని సూచాన్ శ్రీ మాక్మిలన్ వెల్లడిచేశారు. "ఈ అధినాయక సభ ఏర్పాటుగా జరుగుతుందో, జనీవా సభ ఫలితాలనుబట్టి నిర్ణయం అవుతుంది" అన్నారు.

దీంచే పరిస్థితి కాని, కన్పించదనికూడా ఈ పరిశీలకులను వెబుతున్నారు.

జనీవా సభలో పాల్గొనే ప్రతినిధులు

అమెరికా	హెర్టర్
బ్రిటన్	మాక్మిలన్
ఫ్రాన్సు	మాసిగ్లి
రష్యా	గ్రోమికో

సమితి అధ్యక్షుడు అధినాయక సభ

కార్యదర్శి హామర్‌షెల్డ్ సూచన

కోపెన్‌హాగెన్, మే 2: సమితి అధీనంలో అధినాయక సమావేశం జరగడం ఎంతో చాగుంటుందని, ఇటువంటి సమావేశం జరిపించడానికి సమితి ఎంతో తగివున్నదని సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ నేడు ఇక్కడ వివరించేశారు.

"కష్టతరాలయిన రాజకీయ వ్యవహారాలను నడిపించడానికి, అధినాయకులమధ్య మంతనాలుసాగేట్లు చూడ్డానికి, అనధికారస్థాయిలో ఎవరి అభిప్రాయాలు ఏమిటో తెలుసుకోడానికి సమితి అన్ని విధాలుగాను తగివున్నది" అని ఆయన అన్నారు.

నిరుడు ఒక అధినాయక సమావేశాన్ని జరుపుదా మనుకున్నప్పుడు, భద్రతా మండలి ప్రాతిపదికగా అది జరిగితే బాగుంటుందన్న ఆలోచనవచ్చి వుండటాన్ని ఆయన ఇప్పుడు స్మరించారు. "ఈ సారికూడా అట్లాగే ఆలోచనలు చేస్తే, సమితి చుమ్రంగా అభివృద్ధి చెందనట్లు వుంటుంది" అన్నారు.

సమితి కార్యదర్శి జనీవాకు బయలుదారిలో ఇక్కడ ఆగారు.

మే 11 న జరగనున్న జనీవాసభలో జర్మనీనిగురించి, బెర్లిన్‌నుగురించి అనుసరించవలసిన విధానం విషయంలో పాశ్చాత్య రాజ్యాలమధ్య ఏకార్థ మతిత్వంకుదిరిందని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెర్టర్ నేడు వాషింగ్టన్‌లో వివరించేశారు. పారిస్‌లో జరిగిన పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ సన్నివిధాలుగాను జయప్రదం అయిందని ఆయన చెప్పారు. శ్రీ హెర్టర్ గెట్టిస్‌బర్గ్‌కు వెళ్లి, ఈ సమావేశం సంగతులను, అమెరికా అధ్యక్షునితో మాట్లాడుతారు.

జనీవాలో రష్యాతో మాట్లాడేటప్పుడు విభేదాలు లేకుండా మాట్లాడాలని పాశ్చాత్య రాజ్యాలు నిర్ణయించుకున్నట్లు పారిస్ పరిశీలకులు వెబుతున్నారు. పారిస్‌లో పాశ్చాత్య విదేశాంగ మంత్రులు తయారుచేసిన "ప్రశ్నల ప్రతిపాదనలు" కన్నా ఈ పరిస్థితిలో, వేరే ప్రతిపాదనలను తయారుచేసే అవకాశంగాని, ఆ మార్పుగాని కనిపించలేదు. అంతర్జాతీయ సమస్యలను, కుదుర్చుకున్న ఏర్పాట్లను మెచ్చుకున్నారు.

EMPLOYMENT FOR
S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE

పరీక్షలలో 8 నెలలు శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మద్రాసు, హైదరాబాదు, బెజవాడ, తిరుచ్చి, మధురయందు మంచి ప్రభుత్వ ఉద్యోగములు పొందవచ్చును. ప్రభుత్వములో సుమారు 5 లక్షలు ఉపాధ్యాయులు వగైరాలు గాను పని చేసేయుచుంటే, ఇది ముఖ్య తరగతిబాల, బాలికలకు చక్కని అవకాశము. మద్రాసు, బెజవాడ, మధురయందు శిక్షణ యివ్వబడును. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం కలవి రు. 1/- ఖరీదు. మనియార్డరు పంపి లేదా స్వయంగా వెళ్లించి పొందవచ్చును. మీకేదు స్పష్టముగా ఎం. ఓ. కూపనుమీద వ్రాయండి. మీకు ప్రాస్పెక్టస్ ఇంగ్లీషులో కావలెనో లేక తెలుగులో కావలెనో తెలుపవలెను. వెంటనే వ్రాయండి. Principal, Madras College of Engineering, 97, Swami Naicken Street, Chintadripet, Madras-2

అసిఫ్‌నగర్ ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిని గెలుపించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 31: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప రాష్ట్ర శాసనసభకు సమీపంలోనున్న అసిఫ్‌నగరం నియోజకవర్గం ఓటర్లకు ప్రమాణములు కొంచెము సమస్త విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విజ్ఞప్తి జారీచేసినవారిలో సర్వశ్రీ జిల్లాకోర్టు మాజీజడ్జి సయ్యద్ ఖాదిర్, మహ్మద్ హుసేన్ హైదరాబాదు మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి హుసేన్ అలీ, న్యాయవాదులు మహమ్మద్ హుసేన్ ఘులామ్, సదాలుద్దీన్, ముస్తఫా అఫ్సర్, ఖాదర్ హుసేన్ అండ్ సన్సు డాక్టరు అబ్దుల్ ఖాసిం, హనీంచంద్రఖాన్ ఉన్నారు.

"శ్రీ జైస్వాల్ కొత్తవారుకాదు. వారు రాజకీయ, సాంఘికరంగాలలో అమూల్యమైన సేవచేసినవారు. విశాల దృక్పథం అభ్యుదయభావాలు గలవారు. ఎన్నికైతే నియోజక వర్గానికి ఎంతో లాభదాయకంగా వుంటుంది" అని సమితి ప్రకటనలో చెప్పారు.

శ్రీ వి. పి. చౌదరి మృతి

రాబడి పన్ను అప్పెలేట్ సంఘ సభ్యుడు

మద్రాసు, మే 2: మద్రాసులోని ఇన్‌కంటాక్సు అప్పెలేట్ ట్రిబ్యునల్‌లో అకౌంటంటు సభ్యులు శ్రీ వి. పి. చౌదరి మే 1వ తేదీ సాయంత్రం దివంగతులయ్యారు. వీరి వయస్సు 52 సంవత్సరాలు. ఆఫీసుకు వెళ్ళిపోతూ గుండెలో నొప్పిగా వుందని చెప్పగా నర్సింగ్ హోంలో చేర్చారు. అక్కడ వారు పాయంత్రం చనిపోయారు. శ్రీ చౌదరికి భార్య, నలుగురు కుమార్తెలు వున్నారు. వీరు రిటైర్డు ఐ. ఎ. ఎస్. వి. హనుమంతరావుగారి సోదరులు.

మద్రాసు వెటరినరీ కాలేజి

వేపేరీ, మద్రాసు-7

మద్రాసు యూనివర్శిటీ మాస్టర్ ఆఫ్ వెటరినరీ సైన్సు (M.V.Sc.) అర్హతి పొందుటకు విద్యా బోధన వివరములు:

మద్రాసు వెటరినరీ కాలేజిలోని ఎం.వి.ఎస్.సి. డిగ్రీ కోర్సులో ప్రవేశించుటకు ఇండియాలోగల వివిధ రాష్ట్రములకు చెందిన అభ్యర్థులనుండి నిర్దయించిన ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సులో బోధించు శాఖల వివరము—

1. పశువుల పుట్టుక, పెంపకము
   పశువుల ఆహార వివరములు
   డెయరీ సైన్సు
2. పాథాలజీ
   బాక్టీరియాలజీ
   పారాసిటాలజీ

దరఖాస్తు ఫారములకు, నిబంధనలకు అధ్యక్షులు, ప్రిన్సిపాల్, మద్రాసు వెటరినరీ కాలేజి, వేపేరి పోస్టు, మద్రాసు-7 వారికి రు 1/- (ఒక్క రూపాయి మాత్రం) మనియార్డరు ద్వారా పంపుచూ లేక కాలేజి ఆఫీసులో రొఖముగా చెల్లించి గాని పని దినములలో యే దినమునందైనను ఉ॥ 11 నుండి మ॥ 2 గంటల వరకు పొందవచ్చును. హాస్టలు అర్హతగల అభ్యర్థులు, హాస్టలర్సుగా ఉంటే దరఖాస్తు ఫారములతో పంపే ఈ వివరాలు గమనింపబడవు.

ఈ ఎం.వి.ఎస్.సి. కోర్సులో ప్రవేశించుటకు అవసరమైన విద్యార్హతలు— మద్రాసు యూనివర్శిటీ ఎం.వి.ఎస్.సి. డిగ్రీ కోర్సులో చదివిన కోర్సులు. లేక యింగ్లీషు సమానముగా మద్రాసు యూనివర్శిటీ ఆమోదించబడిన యితర యూనివర్శిటీల యే కోర్సునైనా చదివి యుండవలెను.

దరఖాస్తులు కాలేజి అధ్యక్షులకు 31-5-1959 లోపు సా॥ 5 గంటలకు ముందుకుండా చేరులు కావలెను. ప్రభుత్వ ఉద్యోగులు, తమ ప్రభుత్వముల ద్వారా దరఖాస్తులు పంపుచూ, తేలవు పత్రాలకు తామే తగిన యేర్పాట్లు చేసికొనవలెను.

సూచన: మద్రాసులోని 50% మద్రాసు రాష్ట్రీయులకు కాకుండ ఇండియన్ రాష్ట్రములనుండి వచ్చియున్నవారికు కేటాయింపబడును. ప్రిన్సిపాల్

మద్రాసు వెటరినరీ కాలేజి, వేపేరి, మద్రాసు-7.

రొంపరు పత్రికలు

పశుసంపదల సరఫరా ప్రభుత్వ పాడిక్షేత్రం హసుమంతపాక, విశాఖపట్నం-4

1959-60 వ సం॥లో (1-8-1960 నాడు) మద్రాసులో [illegible] కేంద్రము నిలుచేసిన కేంద్రము ప్రభుత్వ పాడి క్షేత్రం మూడు [illegible], మరియు మంతెవాక పి. ఓ., [illegible] 30-5-1959 నేడు సా॥ 4 [illegible] స్వీకరించబడును. [illegible] లతో సహా [illegible] ప్రదర్శన పాడిక్షేత్రం [illegible] కేంద్రం విశాఖపట్నం నందు రెండు ఫారములు [illegible] 1-8 [illegible] 5-10 [illegible] చూపున [illegible] ఈ పాయ్యు వాడుట [illegible] ఫారములను [illegible] కు [illegible] వీలుండును.

పశుపాలన, మద్రాసు

ఐదు సంవత్సరాలు ఓపిక పడితే

ప్రతిఘర్షకు ఒక ఆసుపత్రి

తాలూకా కేంద్రాల్లో ఏర్పాటు

ప్రస్తుతలక్ష్యం: ముఖ్యమంత్రి వెల్లడి

శ్రీకాకుళం మే 2: ఇంకో ఐదు వంవత్సరాలు ఓపిక పడితే ప్రతి ఫిర్కాకు ఒక ఆసుపత్రి ఏర్పాటుచేయగలగటమే గాక, ఇతర రాష్ట్రాలకుకూడా వైద్యాన్ను సప్లయిచేయ గలుగుతామని, ప్రస్తుతం అన్ని తాలూకా కేంద్రాలలోనూ 150 మంచాలకు తక్కువగాకుండా ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నరసన్నపేట ఆసుపత్రిలో పొట్నూరు గద్దెయ్య చంద్రమ్మ వార్డుకు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

జిల్లాకలెక్టరు శ్రీ సయ్యద్ హాషిమ్ అలీ, శ్రీకాకుళం, విజయనగరంల అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్లు, భవనాలశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ బాలప్రసాద్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. వి. నారాయణరాజు, ఇతరశాఖల ఉంజనీర్లూ, తదితర అధికారులూ, పార్లమెంటుసభ్యుడు శ్రీ బొజ్జి పల్లి రాజగోపాలరావు, శాసనసభ్యులు శ్రీ పసగాడ సూర్యనారాయణ, రొక్కం లక్ష్మీనరసింహదొర, సిమ్మా జగన్నాథం. కొత్తపల్లి పున్నయ్య, పోతుల గున్నయ్య, తమ్మనేని పాపారావు, వైడి నరసింహప్పా రావు గారాలూ, శ్రీయుతులు జి. పద్మనాభరావు, బి. కొండవెంకట జగన్నాథరావు, బి. నరసింహం, పోలాకి సూర్యనారాయణ మొదలైన వారు కూడా ముఖ్యమంత్రితంటల నరసన్నపేటకు వెళ్ళారు. శ్రీ టి. శివప్రసాదుగుప్తా స్వాగతం చెప్పారు. ఈ వార్డు నిర్మాణానికి రు 40 వేలు అయింది. శ్రీ పొట్నూరు స్వామిబాబు రు 25 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ వార్డు నిర్మాణంతో సహకరించిన అధికారులందరికీ శ్రీ స్వామిబాబు కృతజ్ఞత చెప్పారు.

శ్రీ స్వామిబాబు వివరణను ప్రణాళికల శాఖాధ్యక్షుడు శ్రీ ఎమ్. వి. సుబ్రహ్మణ్యం వివరించారు. ఏప్రిల్ 30 న జరిగిన ఈ ప్రారంభోత్సవసభకు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించి ప్రజాసౌకర్యాల విషయంలో శ్రీ స్వామిబాబును ఆదర్శంగా పెట్టుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో శ్రీ స్వామిబాబు ప్రజాసేవను అభినందించారు, ఇంకా ఇట్లా చెప్పారు: "గ్రామాలలో ప్రజల అభ్యున్నతికి గ్రామ పంచాయతీలూ, సహకార సంఘాలూ, ఆరోగ్య కేంద్రాలూ సహాయపడుతవి. ప్రసూతి సౌకర్యాలతో తాలూకా ప్రధాన కేంద్రాలన్నింటిలోనూ ఆసుపత్రులను నిర్మించటం ప్రభుత్వవిధానం; ఒక్కొక్క ఆసుపత్రిలో 150 రోగుల మంచాలను అమర్చాలని ఉద్దేశం. కానీ, డాక్టర్లు దొరకడంలేదు. కాకినాడ, వరంగల్లులో కొత్త వైద్యశాలలో ఏర్పాటవుతున్నవి. ఇప్పుడున్న వైద్యకళాశాలలో విద్యార్థులూ నూనాలను ఎక్కువ చేయిస్తున్నాము. ఇక అయిదు సంవత్సరాల తరువాత ఫిర్కాకొక ఆసుపత్రిని ఏర్పాటు చేయగల స్థితికివస్తాము, ఇతర రాష్ట్రాలకు వైద్యాన్ను సప్లయి చేయగలుగుతాము."

జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ శేషగిరి రావు వందన సమర్పణ చేశారు.

పోటీబరిలో ఉన్నత పాఠశాల కొత్త భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించారు. ఆసుపత్రి భవనంలో జిల్లా మాగ్నెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. దొర చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. జర్జంగి గ్రామంవెళ్ళి శ్రీ దండి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు.

తిలరులో జరిగిన గ్రామస్థుల సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించారు. పంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాలను నిర్మించే యోచనలు చేయుచున్నట్లు తెలిపారు. ఆసుపత్రి భవనంలో జిల్లా మాగ్నెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. దొర చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. జర్జంగి గ్రామం వెళ్ళి శ్రీ దండి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు.

తిలరులో జరిగిన గ్రామస్థుల సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించారు. ఆసుపత్రి భవనంలో జిల్లా మాగ్నెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. దొర చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. జర్జంగి గ్రామం వెళ్ళి శ్రీ దండి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు.

తిలరులో జరిగిన గ్రామస్థుల సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించారు. ఆసుపత్రి భవనంలో జిల్లా మాగ్నెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. దొర చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. జర్జంగి గ్రామం వెళ్ళి శ్రీ దండి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు.

సంగ్రహ వార్తలు

హైదరాబాదు, మే 3: ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కేంద్రాలలో 1948 కనీస వేతనాల చట్టం వర్తించే పనివారల వివరాలు గత సూచీ 1959 మార్చిలో విశాఖపట్నంలో 458, ఏలూరులో 505 పాయింట్లు వుంది. ఆ క్రితం నెలలో వరసగా 458, 499 పాయింట్లు వుంది.

* * *

లాకమిషన్‌వారు ఇండియన్ పీనలు కోడు, ఇండియన్ ఎవిడెన్సుయాక్టుల సంస్కరణలకు పూనుకున్నారు. ఈ విషయాలలో ఆసక్తివున్న వ్యక్తులు, వ్యవస్థలు మే 5 తేదీలోగ హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శికి అభిప్రాయాలు పంపుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది.

* * *

మార్చినెలలో ఆంధ్రప్రదేశ్‌లో 121 మందికి కలరా తగిలి 68 మంది చనిపోయారు. ఆ క్రితం నెల 262 మందికి కలరా తగిలి 121 మంది మరణించారు.

* * *

ట్రాక్టర్ల ఆపరేటర్ల శిక్షణకు నిరుడు ప్రభుత్వం మంజూరుచేసిన పథకమును 1959-60 లో కొనసాగింపుకు అంగీకరించి అవసరమైన ఖర్చులకు రు 19 వేలు మంజూరు చేశారు. 1959-60 లో 72 మంది బయటి వారికి 24 మంది డిపార్టుమెంటునుండి వచ్చే అభ్యర్థులకు శిక్షణ యిస్తారు. శిక్షణ మూడు జిల్లలమీద బాపట్ల, అదోని ట్రాక్టరు కార్ఖానాలలో ఇస్తారు. బయటి అభ్యర్థులకు నెలకు రు 80 లు ఉపకార వేతనం ఇస్తారు.

* * *

జమియా నిజామియా పూర్వ విద్యార్థులు, ఉలేమాలు ఒక మహాసభలో జమియా నిజామియా చైర్మన్, మేనేజింగ్ కమిటీ సభ్యులపైన విశ్వాసరాహిత్య ప్రతిపాదనను ఆమోదించారు. జమియా విద్యార్థులు గత రెండు నెలలుగా సమ్మెలు చేస్తున్నారు.

* * *

శ్రీ జి. నాగేశ్వరరావు అమెరికాలో ఎస్. యం. విశ్వవిద్యాలయంలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ మాస్టరు డిగ్రీని పొందిన ప్రథమ ఆంధ్రుడు 26 వ తేదీన తిరిగివచ్చారు. వారికి బీగంపేట విమానాశ్రయం వద్ద శ్రీయుతులు జి. లచ్చన్న, మేజరు కె. ఆర్. రావు, జి. వెంకటప్పయ్య స్వాగతం ఇచ్చారు.

* * *

మైనరు అడవుల ఆర్థిక సర్వేపథకమును ద్వితీయ ప్రణాళికలో చేర్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఆ పథకము అమలుకు సంబంధించిన పథకమును ఆమోదించారు.

శ్రీ యస్. నాగభూషణం, వయోలిన్ టీచరు సికింద్రాబాదు సంగీత నృత్య బ్రాంచి పాఠశాల సూపరింటెండెంటుగ బదిలీ అయిన సందర్భమున సంగీత నృత్య పాఠశాల విద్యార్థులు నిడ్డాలు బింగుచేశారు. ఈ సభకు ప్రిన్సిపాల్ జి. యం. దాంతాలే అధ్యక్షత వహించి శ్రీ నాగభూషణంకు 'మానపత్రం' బహుమతులు అందజేశారు.

* * *

మే 6 వ తేదీనుండి సెయింట్ జాన్ అంబ్యులెన్సు సంఘంతరపున మేకంజీస్కూల్లో శిక్షణా తరగతులు ప్రారంభమౌతాయి. 6 వారాలపాలు ప్రతి సాయంత్రం సాయంత్రం 5 నుంచి 7 గంటలవరకు జరుగుతుంది.

* * *

దళిత జాతి సంఘం పంజగుట్టశాఖ ఏప్రిల్ 30 తేదీన హరిజనదినం జరిపారు. ఈ సందర్భమున ఊరేగింపు దేవాలయ ప్రవేశం జరిగింది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. తరువాత శ్రీ లక్ష్మయ్య అధ్యక్షతనున సభ జరిగింది.

* * *

గ్రంథాలయశాస్త్ర సంస్థను మురలమే రెండవవారంలో తెరుస్తారు. మే 11 వ తారీఖునుండి తరగతులు ప్రారంభమౌతాయి. ఈ తరగతుల ప్రవేశానుకనీస అర్హత మెట్రిక్యులేషన్ మే 5 వరకు వచ్చిన దరఖాస్తులను స్వీకరిస్తారు.

* * *

చిన్న జాగీర్ దార్లస్థితిని సానుభూతితో పరిశీలించాలని మజ్దూర్ సంఘం, సోషలిస్టు నాయకుడు శ్రీ బి. యస్. మహదేవసింగ్ అన్నారు.

* * *

నాగపూర్‌లో సమావేశమైన యువజన కాంగ్రెసు ఒక వెలరోజులు భారతి సముద్రతీరంలో సాగర్ దర్శన్ యాత్ర జరపాలని నిశ్చయించారు. ఈ యాత్రలో నాలుగు వందమంది యువతి యువకులు వుంటారని శ్రీ పి. జనార్దన్ రెడ్డి తెలుపుతున్నారు.

* * *

చిత్తూరు గవర్నమెంటు చేనేత ట్రయినింగ్ పాఠశాల సారస్వత సంఘంలో వీడియోలు ప్రసంగంచేస్తూ సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ లక్ష్మణశాస్త్రి తెలుగు సాహిత్యమును పెంపొందించాలని అధ్యాపకులకు విజ్ఞప్తిచేశారు. ప్రతివారు సంస్కృతీతిని నేర్చుకోవాలన్నారు. శ్రీ రామకృష్ణ శిర్మ వందనము అర్పించారు.

* * *

అసిఫ్‌నగరం మాధ్యమిక పాఠశాలకు చెందిన శ్రీ యం. వెంకటస్వామి నాయకత్వమున కొందరు విద్యార్థులు పాత్యపుస్తకాల సేకరణకు ఒక పథకం వేశారు. దీనిప్రకారం ప్రతిపాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంఘం ఏర్పాటుచేసి, చందాలు వసూలుచేసి బీదవిద్యార్థులకు పుస్తకాలు సరఫరాచేస్తారు.

ఆకాశవాణి

మంగళవారం, మే 5

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 చదలవాడ సుబ్బయ్య: వయోలిన్ (విజయవాడనుండి రిలే) 7-45 సంగీతశిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం. మ॥ 12-30 ఉలేమా రావ్ పాటిల్ 1 కార్మికుల కార్యక్రమము 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 1-50 తె. వా. 2 వయోలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉర్దూ.వా. 2-20 బి బలే.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 కన్నడము నకార్యక్రమము 7 తె. వా. 7-15 మరాఠీలో కార్యక్రమము 7-30 సాహిత్య నందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ఉర్దూ ప్రసంగము రక్రోతులకోసిన పాటలు 8-30 శ్రీ నటరాజన్ 9 ఆం. వా. 9-15 ఉర్దూ వా. 9-30 నాటిక (ఉర్దూ) 10 ఉత్తమరావ్ పాటిల్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె

(30.86 మీటర్లు)

మ॥ 12 30 (ఎ) వలె 2-10 వయోలిన్: నిలయవిద్వాంసుడు

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెనుగున వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (ఎ) వలె 7-45 వాద్యత్రయి: నిలయవిద్వాంసులు 8 (ఎ) వలె 9-15 శాస్త్రీయ సంగీతం 9-30(ఎ)వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతము 6-40 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు 7 తె. వా. 7-15 చదలవాడ సుబ్బయ్య: వయోలిన్ 7-45 సంగీతశిక్షణ 8 ఆం. వా. 8-15 హిందీ వా.

మ॥ 12-30 తె. బృందం, టి. కుక్క. 1 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-30 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 1-50 తె.వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రాము. కార్య. 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగరసమహామీర్ కల్యాణి 8 చదలవాడ సుబ్బయ్య వయోలిన్ 8-30 పిల్లల పాటలు 8-40 ఫిల్మ్ సంగీతం 9 ఆం. వా. 9-15 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ 9-30 ఎ ఎవి ఆర్ వాద్యబృందం 10 ఎస్. పినాకపాణి 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిపాడల్ గళి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తమిళమున వార్తలు 7-30 కుంభకోణం పి. కృష్ణస్వామి: వయోలిన్ 8 మధురగీతం.

మ॥ 1 తుదిప్పాపల్ గళి 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిందీ వా॥ 1-50 గీతమంజరి 2 తమిళమున వార్తలు.

సా॥ -30 అలకూర్ జి. నాగరాజన్: వేణువు 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 గ్రామసిగప్పిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 ఎం. పి. భజనలు మదురియార్ (తిరుచ్చినుండి రిలే) 9 సంగీతమాల 9-15 హిందీపాఠం (తెలుగు) 9-30 మెల్లిశై (తిరుచ్చినుండి రిలే) 9-50 ఇశై యేడు 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 61.32 మీ)

ఉ॥ 6-55 మదరాస్ ఎ వలె 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళం) 1 ఎ వలె 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6.05 ఎ వలె 6-15 ఎ. వి. సెల్లమ్మాళ్ 7 తె. వా. 7-15 కారికాల్, మీన 7-30 తిరుచ్చివలె 7-45 ఎ వలె 9 ఆం. వా. 9-15 మువలే పిట్టి 9-30 ఎ ఎవి ఆర్ వాద్యబృందం (విజయవాడ నుండి రిలే) 10 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

కాంగ్రెసుకు

స్వర్గీయ కళాసేవ

ముఖ్యమంత్రి, విద్యామంత్రి శ్రద్ధాంజలి

అమలాపురం, ఏప్రిల్ 28: జైలులో ఉన్నా, స్వాతంత్ర్య సమరం సాగుతున్నా నలభైసంవత్సరాలు కాంగ్రెసులో స్వర్గీయ కళా వెంకట్రావు చేసిన కృషికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి శ్రద్ధాంజలి సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నిన్న మధ్యాహ్నం బొబ్బర్లంకకు వచ్చారు. శాసనమండలి సభ్యుడు శ్రీ మంతెన సుబ్బరాజు, జిల్లాకలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి తదితర అధికారులూ, అనధికారులూ స్వాగతం చెప్పారు. పేరవరం, ఆత్రేయపురం, ర్యాలి, ఊబలంక, రావులపాలెం, కొత్తపేటలలో మంత్రుల పర్యటన సందర్భంలో సభలు జరిగినవి. పలిచేరు, వద్దిపర్రు, పులివేంది, ఉచ్చిలి గ్రామాల ప్రజల తరపున మంత్రులకు స్వాగత వినతిపత్రాలను సమర్పించారు.

కొత్తపేట సభలో తాలూకా కాంగ్రెసు తరపునా, తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘం తరపునా శ్రీయుతులు సుబ్బరాజు, నరసింహం గారలు స్వాగత వినతి పత్రాలను సమర్పించారు. ఎన్నికలలో గెలిచినా ఓడినా, జైలులో ఉన్నా ఇంటివద్దనే ఉన్నా 40 సంవత్సరాలు కాంగ్రెసు సంస్థను విడవకుండా ప్రజాసేవ చేసిన మహనీయుడు స్వర్గీయ శ్రీ కళా వెంకట్రావని మంత్రులు తమ ప్రసంగాలలో శ్రద్ధాంజలి సమర్పించారు. మే 31 న తేదీ నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి, శ్రీ కళా వంటి నాయకుని ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు సంస్థ పేరు ప్రతిష్ఠలను నిలపవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొత్తపేట కాకినాడ కాంగ్రెసు కార్యాలయం కొత్తభవనానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కొత్తపేట నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెసు తరపున పోటీచేయదలచిన అభ్యర్థులను కొత్తపేట రమణదారి బంగాళాలలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కలుసుకొని మాట్లాడారు.

(స్వ. వి.)

బాపట్లలో నటీనటులకు సన్మానం

శ్రీ అపేటి నాగేశ్వరరావుకు బిరుదప్రదానం

బాపట్ల, ఏప్రిల్ 28: విజ్ఞానసమితి యూజమాన్యాన నాట్యకళా ధురీణ శ్రీ అపేటి నాగేశ్వరరావుకూ, వారి భార్య శ్రీమతి చల్లాయమ్మకూ, వి. జానకీదేవికీ ప్రసిద్ధనటుడు శ్రీ సింగరాజు నాగభూషణరావు అధ్యక్షతన ఈనెల 20 న సన్మానం జరిగింది. పండిత సదస్సులో శ్రీ అపేటి నాగేశ్వరరావుకు "నటరాజేంద్ర" బిరుదప్రదానం జరిగింది.

వాదస్వర శిరోమణి శ్రీశైలంబృందం నాదస్వర కచేరీతో సభ ప్రారంభమైనది. శ్రీ కూలిభొట్ల ప్రభాకరశాస్త్రి స్వాగతం చెప్పారు. సభను శ్రీ వావిలాల సోమయాజులు ప్రారంభించారు.

విజ్ఞాన సమితి తరపున శ్రీ నాగేశ్వరరావుకూ, చల్లాయమ్మకూ, జానకీదేవికీ కాశ్మీరు శాలువలు, నూతన వస్త్రతాంబూలాలనుశ్రీ ప్రభాకరశాస్త్రి సమర్పించి సన్మాన పత్రాలను చదివారు.

సన్మానికుల నాట్య కౌశలాన్ని పొన్నూరు సంస్కృతి కళాశాల ఉపప్రధానాధ్యాపకుడు శ్రీ ముళ్ళపూడి నారాయణశాస్త్రి ప్రశంసించారు. సురభి కంపెనీవారి వసంతసేన ప్రదర్శన వైశిష్ట్యాన్ని శ్రీ ధర్మాల సుబ్బరాయశాస్త్రి వివరించారు. ప్రస్తుత నటుల లోపాలను ఒంగోలు కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ ధారా రామనాథశాస్త్రి వివరించారు. సన్మానితులకూ తమకూ గల స్నేహ సంబంధాలను శ్రీ మల్లాది వెంకటకృష్ణ శిర్మ వివరించారు.

సన్మానానికి సముచిత రీతిని శ్రీ అపేటి నాగేశ్వరరావు కృతజ్ఞత చెప్పారు. పండిత సదస్సుకు శ్రీమతి చల్లాయమ్మ, జానకీదేవి కూడా తృప్తి చెప్పారు. సభకు వచ్చిన పండితులకూ, ఉపన్యాసకులకూ సమితి తరపున ఖద్దరు శాలువలు ఇచ్చి సత్కరించారు.

శ్రీ నాగేశ్వరరావు శ్రీ శివశంకరస్వామి ఆశీస్సులు పొంది శ్రీ ప్రభాకరశాస్త్రి ప్రభృతులకు నూతన వస్త్రాలను సమర్పించారు.

బాపట్ల ఫైన్ ఆర్టు థియేటర్ 'ఇల్లు అల్లరు' నాటకం ప్రదర్శించిన తరువాత శ్రీ ప్రభాకరశాస్త్రి వందన సమర్పణ చేశారు. సన్మానితుల గౌరవార్థం విందు జరిగింది.

ప్రధానోపాధ్యాయులకు అకౌంటు పరీక్షలు

హైదరాబాదు, మే 2: సెకండరీ మరియు ట్రయినింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులకు అకౌంట్సు పరీక్ష 1959 జూలైలో జరుగుతుంది. గుర్తింపబడ్డ దరఖాస్తులను జూన్ 10 లోగా పంపాలని ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనర్ ప్రకటిస్తున్నారు.

మానవవైజంలో మార్పు అవసరం

నిజాయితీ సత్వీలంపైనే అభివృద్ధి ఆధారపడి ఉందని రాధాకృష్ణన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 1: దేశరాజకీయ సుస్థిరత, ఆర్థికాభివృద్ధి, ప్రజల సచ్ఛీలం, నిజాయితీలపైననే ఆధారపడివుంటుందని ఉపరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు భారత్ సాధు సమాజ్ తృతీయ వార్షిక సమావేశం ప్రారంభిస్తూ చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

"నేటి ముఖ్యావసరం మానవ వైజంలో మార్పు. ఈవిషయంలో సాధువులు శతాబ్దాలుగా ఎంతో కృషిచేస్తూ వచ్చారు. భిన్నమతాలకు చెందిన సాధువులను ఒకే సంస్థలో చేర్చడంలో లక్ష్యం సాధించవచ్చు. శతాబ్దాలుగా ఈ దేశంలో మతసహనం వుంటూ వచ్చింది. ఏమతానికి చెందిన వారయినా ఆధ్యాత్మికంగా ఉన్నతస్థాయినందుకుంటే వారిని అందరినీ సన్నిహితులను చేయడం మన భాగ్యత. ఏ ఉన్నతాశయాలకై మనదేశం కృషి చేస్తున్నదో వాటిని విరివిగా ప్రచారం చేయవలసివున్నది. ఇందుకు సాధువులే బాగా తగినవారు. ఆధ్యాత్మిక విలువల ప్రచారం, మానవసేవ, సాధువుల నిజమైన లక్షణాలు. వారికి ప్రాపంచిక సుఖసంపదలు, ప్రజల్లో ప్రచారం, అనవసరం. పర్వతశిఖరాల మీద దుకుమూసుకు కూర్చోవడమే సాధువుల కర్తవ్యమని మతం చెప్తున్నట్లు భావిస్తే అది తప్పు. వారు చెడు సుజయించాలి. ప్రజలకు ఉన్నతి విలువల ప్రమాణాలు బోధించాలి."

సమాజ్ కేంద్ర సలహాసంఘం అధ్యక్షులు శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ సాధువులకు ప్రజల్లో మంచి పలుకుబడి కలదని, కనుక వారిద్వారా దేశానికి మేలు కలుగ జేయిద్దాము నేతాము ఈ సమాజ్‌తో సంబంధం పెట్టుకున్నామని అన్నారు. మహాత్ముని తపస్సు ఫలించి స్వాతంత్ర్యం సిద్ధించినా, అవి నీతివంటి గుర్గుణాలు చాలా పెరిగినవని అన్నారు. పరస్పరం ప్రేమతో, ఐక్యతతో వ్యవహరించాలని ప్రజలు గుర్తించనిదే శాంతి సౌఖ్యాలు ఉండబోవని చెప్పారు. మంచి పనులు చేసిన సాధువులకు ప్రచార

ఆంధ్రబ్యాంకు ఉద్యోగి హత్యానేరం

విజయకుమార్‌ను తెచ్చేందుకు మద్రాసు పోలీసు ఉద్యోగి ప్రయాణం

పెనామా దండయాత్ర సమాప్తి

దాడిమహాకల లొంగుబాటు

పెనామా సిటీ, మే 1: కరేబియన్ సముద్రతీరంలో నోంబేర్ డిద్యోస్ గ్రామాన్ని ఆక్రమించుకు కూర్చున్న దండయాత్రికులు నేడు పెనామా ప్రభుత్వానికి బేషరుతుగా లొంగిపోయారు.

ఇప్పుడు ఈ దండయాత్రికులను పెనామా నగరానికి తీసుకువస్తారు.

క్యూబా ప్రధానమంత్రి డా॥ ఫిడెల్ కాస్ట్రో ఈదండయాత్రను నిరసించడమే గాక, తక్షణం ఈ దండయాత్ర కార్యకలాపాలను చాలించాలని ఆదేశించడం వల్లనే, దాడిదారులు లొంగిపోయారట.

ఇలా లొంగిపోయినవారు 80 మందికి పైగా ఉన్నారు.

అరబ్ రిపబ్లిక్‌లో ఎన్నికలు

కైరో, మే 2: సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో ఎన్నికలు జరిపించినా జాతీయ సమాఖ్యను ఏర్పాటు చేయడానికి అధ్యక్షుడు శ్రీ నాసర్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

చీరాల సహకార నూలుమిల్లు

భారతప్రభుత్వం చేతి లైసెన్సు మంజూరు

హైదరాబాదు, మే 2: ఇండస్ట్రీస్ (రెస్యులేషన్, డెవలప్‌మెంటు) చట్టం క్రింద భారతప్రభుత్వంవారు గుంటూరు జిల్లా చీరాలలో సహకార నూలుమిల్లు స్థాపనకు లైసెన్సు మంజూరు చేశారు. ఈ మిల్లులో 12 వేల కదురుగుట్టలుంటాయి.

మిల్లు జాటా ధనంక్రింద రు 10 లక్షలు, స్థిర యంత్రాలకూడా కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం 2½ లక్షల రూపాయలు ఇవ్వడానికి వప్పుకున్నారు.

ఈ విషయాన్ని వెల్లడిస్తూ మిల్లు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్య మిల్లులకు అనుమతించబడిన మూలధనం 5కోటి లక్షల రూపాయలనీ, పది లక్షల వరకూ చేస్తానని యజమానులు మాట ఇచ్చివున్నారనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రు 2½ లక్షలు ఇస్తారనీ చెప్పారు. ఇక పోతే మిగిలిన మొత్తమును వివిధ మార్గాలలో ఋణం చేయవలసి వుంటుందన్నారు.

హైదరాబాదు, మే 3: కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 5 వ తారీఖున రాజధాని నుంచి కర్నూలు జిల్లా పర్యటనార్థం బయలు దేరి వెడుతున్నారు.

పాకిస్తాన్ చుక్కానిలేని పడవ

(1 వ పేజీ తరువాయి)

కొన్నత్యాన్ని, బలవను గుర్తించి, ఆప్రకారం అది యేర్పడాలని కూడా ఇందులో వుంది. మనవులకు కొన్ని ప్రధానమైన హక్కులు వున్నాయనీ, అవి అన్యాక్రాంతం చేయడానికి వీలు లేనివి, దేశంలో ఏ శాసనము ఆహక్కులను కుంఠితం చేయడానికి వీలులేదని కూడా రాజ్యాంగసారిపరిపాలనం అనే మాటలో వుంది. ఈప్రధాన హక్కుల సంగతిని న్యాయ నిర్వహణశాఖ చూస్తూ వుండాలి. ఇప్పుడు మనదేశంలోని సైనిక ప్రభుత్వం ముందు అన్ని అభియోగాలను విచారించే అధికారాన్ని మేజస్ట్రేట్లు అప్పగించడం గా అది భాగా నే వున్నదనుకున్నాను. కాని ఆ తర్వాత వెంటనే, ఆ ఏర్పాటును ప్రభుత్వం రద్దుచేసింది. ఇది విచారం కల్గించింది. తిరిగి మామూలు పద్ధతి ఏర్పడితే ఎంతో బాగుంటుంది.

ఆ తర్వాత పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భూటో మాట్లాడుతూ శ్రీ లారీకి ఇట్లా సమాధానం ఇచ్చారు: రాజ్యాంగం యొక్క అవసరాన్ని గూర్చి శ్రీ లారీ చెప్పిన మాటలతో నేను వ్యక్తిగతంగా పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం తన బాధ్యతలు ఎంతో పూర్తిగా గుర్తించే పనిచేస్తున్నది. ధర్మానుసారి పరిపాలనం జరగాలనే నేటి ప్రభుత్వం లక్ష్యం. అయితే దేశంలో అధికారాన్ని ప్రజలదగ్గరనుంచి పుచ్చుకొని, ప్రజలయొక్క ప్రతినిధులద్వారా పరిపాలనం జరగాలనడం మాత్రం దిష్టాత్మకం అంటాను. ప్రజలలో కొన్ని వర్గాలలో నైతిక స్థాయి వున్నదని నేను అనుకోను. కాని అధికారాన్ని స్వీకరించిన వారు మాత్రం అధికారులు. వారికి పిటుపు అంటే ఏమిటో కూడా తెలియదు."

పాపామావ్‌లో అరెస్టు వివరాలు

మద్రాసు, మే 3: ఉత్తరప్రదేశ్‌లో పాపామావ్ అనేచోట పట్టుబడిన సూర్యనారాయణ హంతకులలో ఒకడుగా భావించబడుతున్న విజయకుమార్‌ను మద్రాసు తీసుకొని రావటానికి క్రైంబ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రంగనాథన్ నిన్నరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడనుంచి ఆయన పాపామావ్‌కు పోతారు.

విజయకుమార్ వయస్సు 22 సంవత్సరాలు. ఇతడిని ఏప్రిల్ 30 తారీఖున ఉత్తరప్రదేశ్‌లో మీర్జాపూర్ సమీపంలోవున్న పాపామావ్‌లో సబ్ ఇన్‌స్పెక్టరు రాంసింగ్ అరెస్టుచేశారు.

పాపామావ్‌లో విజయకుమార్ తండ్రి ఒకమిఠాయి దుకాణం పెట్టి పట్టు, అంగుళాలు విజయకుమార్ వున్నట్లు తెలుస్తోంది. అదిగాక విజయకుమార్ డబ్బు విపరీతంగా ఖర్చుపెడుతూ దాంబికంగా బ్రతుకుతున్నట్లు తెలుస్తోంది: పాపామావ్‌లో విజయకుమార్ సభ్యుడు అని సమాజేష్ సింగ్ అని రెండుపేర్లతో తిరుగుతున్నాడు. ఈ సమాజేష్ సింగ్ అనేదే అతని అసలుపేరని తెలుస్తోంది.

ఈ సూర్యనారాయణహత్యకేసులో జోగీందర్ సింగ్ ఇంకా పరారీలోనే వున్నాడు. అతనికోసం అన్వేషణ సాగుతోంది.

విజయకుమార్ ఈ పాపామావ్‌లో వున్నట్లు ఒకరు అందచేసిన సమాచారం పురస్కరించుకొని సబ్ ఇన్‌స్పెక్టరు రాంసింగ్ ఈ అరెస్టు చేశాడు. ఈ ఆచూకీ ఇచ్చినవారికికూడా రు 250 ల బహుమతిని కమిషనర్ మంజూరు చేశారు.

1958 నవంబరు 14 తారీఖున మధ్యాహ్నం 12-30 1-30 గంటల మధ్య మద్రాసు త్యాగరాయనగరం ఆంధ్రాబ్యాంకు బ్రాంచిలో సబ్ ఏజంటుస్థానంలో పనిచేస్తున్న శ్రీ యం. సూర్యనారాయణను కారులో చంపి మద్రాసుకు 80 మైళ్ళదూరంలో వున్న ప్రదేశంలో శవాన్ని పారవేసి, అతని దగ్గరవున్న రు 18 వేలు కాజేశారు. ఈ కేసులో ముద్దాయిలలో ఒకడైన నారాయణస్వామి కారులో ఈహత్య జరిగింది. ముద్దాయి నారాయణస్వామి కోరు నడుపుతున్నాడు.

జోగీందర్ కుమార్ విజయకుమార్ అనేవాళ్ళు ఆ కారులో సూర్యనారాయణను కంఠం పిసికి పాడిచేసి డబ్బు కాజేశారు. అంతేగాక సూర్యనారాయణ రోల్డ్‌గోల్డు చెయిన్ కడియాలు కూడా ఎత్తుకొని పోయారు దానిమీద ఎస్ అనే గుర్తువుంది. నారాయణస్వామి పోలీసులకు చిక్కాడు గాని యోగిఅనే జోగీందర్ కుమార్ గాని ఇప్పుడు అరెస్టుఅయిన విజయకుమార్ గాని అప్పుడు దొరకలేదు. పారిపోయారు. వీరిని పట్టి ఇచ్చినవారికి ఆచూకీ చెప్పినవారికి బహుమతులు ఇస్తామని మద్రాసు ప్రభుత్వం వారు ప్రకటించి వున్నారు.

ఇందులో యోగిలేక జోగీందర్ కుమార్ అనే వాడికి జోగీందర్ సింగ్, యాకూబ్ అనే పేర్లుకూడావున్నాయి. ఇతనిని తూర్పు పంజాబు, మద్రాసు కోయంబాక్కం పోస్టాఫీసు నేరింస్సు అక్కౌంటు ప్రారంభించి అందులో తన పేరు మహమ్మద్ యాకూబ్ అని వ్రాసుకున్నాడు. 1958 మే 29 తారీఖున ముస్లిం సుహిశీ వేషంలో బురఖా కప్పుకుని పోతూవుంటే అంబూర్‌లో పోలీసులు ఒక సారి అరెస్టు చేశారు. అప్పుడు తన పేరు మహమ్మద్ యూసఫ్ అని చెప్పుకున్నాడు. ఇతని వయస్సు 32 సంవత్సరాలు.

విజయకుమార్ మోతీసింగ్ అనే వాని కొడుకు. ఉత్తరప్రదేశ్‌లో మీర్జాపూర్ జిల్లా వాడు. చాలా తెలుగు సినిమాల్లో చిల్లర వేషాలు వేశాడు.

ఈ కేసులో ఈ ఇద్దరు ముద్దాయిలు పరారీ అయిన కారణంచేత మొదటి ముద్దాయి నారాయణస్వామిమీద కేసు నడిపించారు. రెండవ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు ముందు విచారణ జరిగింది. సెషన్సుకు పంపారు.

భారత్‌పై చైనా నిందా ప్రచారం

ఆసియా ప్రజకు కనువిప్పు

టైమ్సు ఆఫ్ సిలన్ పత్రిక వ్యాఖ్య

కొలంబో, మే 2: టిబెట్‌లో విప్లవం బయలుదేరడానికి దారితీసిన పరిస్థితులు, దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేసి, వేలాది నిరాయుధ టిబెటన్లను చిత్రవధ చేయడం, పైగా భారతదేశంపైన, అందులోను శ్రీ నెహ్రూపంటి మహానాయకునిపైనా చైనా విసిరిన మాటల బాణాలు, చూస్తే ఆసియా ప్రజలకు కనువిప్పు అయిందని, "టైమ్స్ ఆఫ్ సిలన్" ఒక సంపాదకీయంలో వ్రాసింది.

భారతదేశానికి సామ్రాజ్యకాంక్ష వున్నదనీ, ప్రచ్ఛన్నయుద్ధం సాగిస్తోందనీ, ఆధారరహితమైన ఆరోపణలు చేసి, నవచైనా ఈ పద్ధతుల్లో సాధించుకోగలిగిన స్నేహసోపానాలను తన ఆహంభావం, కసాయితనం మూలంగా మట్టిపాలు చేసిందనీకూడా ఈపత్రికవిమర్శించింది.

ఇంకా ఇలా వ్రాసింది: "భారతదేశంపై ఎన్నో నిరాధారమైన ఆరోపణలు పడేపని చేయడం చూస్తే టిబెట్‌లో తన దమన నీతిని సమర్థించుకుంటోందని తేలిపోయింది. అంతేగాదు. ప్రజాస్వామ్యం, పాటిఆసియా ప్రజల హక్కులు, అంటే చైనా కంతా నిర్లక్ష్యమైనకూడా దీనిలో బయటపడిపోయింది. లోక్ సభలో టిబెట్ ప్రసావన రానివ్వకుండా ప్రయత్నించడం, తిట్టడం, కేకలలో టిబెట్ గురించి స్పష్టంగా ప్రకటనలు చేసినవారిపై చైనా చేసిన నీచమైన విమర్శలు కనువిప్పు కలిగిస్తున్నాయి. భారతదేశంలో వచ్చిన విమర్శల్లో ఒక్కటే. అది, భారతప్రభుత్వం మొట్టమొదట్లో ఈ టిబెట్ గురించి పట్టి పట్టనట్లు ఊరుకోవడమే.

పార్లమెంటు కాంగ్రెస్ ఉపనాయకుడు

శ్రీ పంత్ తిరిగి ఎన్నిక

న్యూఢిల్లీ, మే 2: పార్లమెంటు కాంగ్రెసు పక్ష ఉపనాయకుడుగా శ్రీ గోవిందవల్లభ పంత్‌ను నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఏడాదికోసారి జరుగుతుంది. అయితే పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గంలో 8 కార్యదర్శి పదవులకు త్వరలోనే పోటీ ఉన్నట్లు తెలిసింది. దాదాపు 27 మందిపోటీ చేస్తున్నారట. కోశాధికారి పదవికి నలుగురు పోటీ చేస్తున్నారు. ఇక సభ్యత్వ పదవులు 24 వుండగా 63 గురు పోటీచేస్తున్నారు. ఎల్లుండిలోగా ఉపసంహరణలు ఏవయినా ఉంటే ఇరగాలి.

తెలంగాణా పంచాయతీఎన్నికలు

ప్రథమంగా మహిళ ఎన్నిక

హైదరాబాదు, మే 3: తెలంగాణా పంచాయతీ ఎన్నికల్లో సంగారెడ్డి కర్నూలు విభాగంనుంచి ప్రథమంగా ఒక మహిళ ఎన్నిక అయింది. కొల్లాపూర్ తాలూకా కల్వదేపాడు గ్రామపంచాయతీకి ఈమె పోటీలేకుండా నెగ్గింది. ఈ మెపేరు శ్రీమతి కమలమ్మ.

ఆత్మకూరు తాలూకాలో 294 కు 226 కాంగ్రెసు వశం

హైదరాబాదు, మే 3: ఆత్మకూరు తాలూకాలోని 47 పంచాయతీల తాలూకు 294 స్థానాలకు 226 స్థానాలు కాంగ్రెసు పోటీలేకుండా గెలుచుకుంది. మిగిలిన 68 స్థానాలకు పోటీ జరుగుతోంది.

అదిలాబాదు తాలూకాలో 40 పంచాయతీలు కాంగ్రెసువశమైనాయి. రెండు పంచాయతీలుమాత్రం కమ్యూనిస్టులకు దక్కాయి. ఇంకో 8 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని కాంగ్రెసువారులు చెపుతున్నారు.

హుజూరాబాదు తాలూకాలో మొత్తం 82 పంచాయతీలలోను 60 పంచాయతీలకు పోలిస్టుపార్టీ అభ్యర్థులను నిలబెట్టుచున్నారు. ఈ క్రిందిగ్రామాలలో తమ పార్టీవారు పోటీలేకుండా అన్నిస్థానాలను గెలుచుకున్నట్లు సోషలిస్టు పార్టీ కార్యాలయం నేడు ప్రకటించింది.

(1) బాహుపేట (2) కాట్రేపల్లి (3) వంగర (4) రైకాల్ (5) ధనపూర్ (6) రుద్దేనపల్లి (7) సోమారం (8) ఎర్రపల్లి.

మే 23 వ తేదీన మంత్రివర్గ సమావేశం

హైదరాబాదు, మే 3: ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశం ఈనెల 28 వ తేదీన హార్ట్‌స్లీ కొండలో జరుగుతుంది.

సహకార వ్యవసాయం నిర్బంధానికి తీరుగ లేదు

నెహ్రూ స్పష్టీకరణ: కాంగ్రెస్‌వారు కించపడనక్కర్లేదని సలహా

న్యూఢిల్లీ, మే 2: సహకార సేద్యంపట్ల తమ వైఖరికి కాంగ్రెస్‌వారు లజ్జపడవలసిన అవసరంలేదని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇవాళ ఇక్కడ జరిగిన సహకార సేద్యపు గోష్ఠిలో హెచ్చరించారు.

వ్యష్టివ్యవసాయం, సహకార వ్యవసాయం రెండింటినీ ఏకకాలంలో అమలుజరపడం పడదనీ, సహకారసేద్యం అమలులోకి తేవాలని నిర్ణయించుకొన్నాము; ఇక వెనుకడుగు వేసేదిలేదు" అని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

సహకారసేద్యం నిర్వహణ విషయంలో శిక్షణ అవసరమని చెబుతూ, సహకార సేద్య క్షేత్రాలను ఏర్పాటు చేసేపని బాగా శిక్షణ పొందినవారికి మాత్రమే ఒప్పగించాలని ప్రధానమంత్రి చెప్పారు.

ఇటీవల కొందరు పార్లమెంటుకాంగ్రెసు సభ్యులు, కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి గాంధీతో సమావేశమై తీసుకొన్న నిర్ణయం ప్రకారం, శ్రీ ఎన్. సి. కౌన్సిలవాలా ఈ గోష్ఠి ఏర్పాటు చేశారు.

శ్రీమతి గాంధి గోష్ఠికి ప్రారంభం చేశారు. శ్రీమతి సుచేత కృపలాని, ఎస్. డి. పాటిల్, జగన్నాథరావు, ఇంద్రజిత్ మల్ హోత్రా, జస్వంత్ రాయ్ కపూర్, పి. ఎస్. రాజభోజ్, ఎం.ఎం. సూత్రి, ఎల్. బోట్కా ఈ అందరూ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ ప్రొఫెసర్ శ్రీ ఖుస్రో చర్చలలో పాల్గొన్నారు. ఈ అందరూ నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలను స్థూలంగా ఆమోదించారు. ఈతీర్మానాలను అమలుజరపడానికి గట్టి ఏర్పాటు ఉండాలని సూచించారు.

అధిక సంఖ్యాకులు వ్యవసాయ భూమికి గరిష్ట పరిమితి నిర్ణయించాలన్నారు. కొని కొందరుమాత్రం, పరిమితి నిర్ణయించడగా పంచడానికి అట్టే భూమి మిగులదన్నారు.

గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ

శ్రీ సత్యనారాయణరాజుచే

కొవ్వూరు, ఏప్రిల్ 29: ఏనాగుల నివాస గృహాలవాడలో గాంధీజీ విగ్రహాన్ని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరాజు ఆవిష్కరించారు. శ్రీ సత్యనారాయణరాజు, అల్లూరి బాపినీడు గారలకు శ్రీ పాటూరి రాఘవులు స్వాగతం చెప్పారు. శ్రీ బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, నరసింహంకూడా సభలో ప్రసంగించారు.

మద్రాసు, మే 3: సంగీత విద్వాన్ బ్రహ్మశ్రీ మున్నార్‌గుడి సాంబశివ అయ్యర్ శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో 4 వ తేదీ సా॥ 6-30 గంటలకు 'శ్రీ రామభక్త త్యాగరాజ' గురించి ఉపన్యసిస్తారు.

వర్తకులకోసమని ప్రభుత్వ వ్యాపారం తగ్గించేదిలేదు

లాల్ బహదూర్ నిష్కర్షప్రకటన

బొంబాయి, మే 2: ప్రయివేటు వ్యాపారస్థులకు అవకాశం కలుగజేసే నిమిత్తం ప్రభుత్వ వ్యాపారసంస్థ తన ప్రస్తుత కార్యకలాపాలలో వేటిని మానుకోదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు కెమికల్, ఆల్కానీ, వర్తకుల సంఘ తృతీయ వార్షిక సాధారణ సమావేశం ప్రారంభిస్తూ చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

చిరకాలంగా "దిగుమతులు జరుపుకునేవారికి ఇప్పుడు పరీక్షా సమయంలో ఉన్నారు. దేశ ప్రజల అవసరాలను వారు ఎలా తీర్చగలరో చూడవలసి వున్నది. వారి కృషిఫలితే మన ఆర్థిక వ్యవస్థలో వారు తమ పాత్రను సమర్థతతో నిర్వహించినట్లవుతుంది. రసాయనిక పదార్థాల వ్యాపారంలో ప్రభుత్వ వ్యాపారసంస్థ పనిచేసే తీరును మీ సంఘం విమర్శిస్తోంది. కాని మీరు మాత్రం ఈ వ్యాపారంలో ఇకముందు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని చెపుతున్నాను. అవసరాలకు తగ్గట్టుగా తగు వాతావరణం సృష్టించి వినియోగదారుల ఆదరాభిమానాలు పొందాలి."

"ప్రస్తుత లైసెన్సింగు కాలంలో ఇదివరకు అనుమతించని కొన్ని సరుకుల దిగుమతులకుకూడా కోటాలు ప్రముఖ దిగుమతి దారులకు మంజూరుచేశాం. కనుక ఈ కోటాలను సక్రమంగా పంపిణీచేసి లాభాలను న్యాయమైన రీతులో తీసుకోవాలని సూచిస్తున్నాను."

"దిగుమతుల వ్యవస్థఅంతా మారింది. వినియోగదారులు, ప్రభుత్వ వ్యాపార సంస్థ ఇప్పుడు రంగంలో ప్రవేశించారు కనుక వీరిని వెనక్కి పొమ్మనికోరడం అంతసులభం గాదు. ప్రభుత్వ సంస్థను నేను నెలకొల్పలేదు. దానిని కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసింది. కనుక దానిని నేను రద్దుచేయలేను. కావలిస్తే మీ సంఘసభ్యులే వినియోగదారులవద్దకు వెళ్ళి ఫలానావస్తువు వాడివద్దని చెప్పగలరు. గత 18 మాసాలుగా ప్రభుత్వసంస్థ చెప్పకోదగిన పనులు చేసి ప్రజ మెప్పుపొందింది."

"పాడాయాస్, కాసిక్ సోడా, వ్యాపారంలో ప్రభుత్వ సంస్థ ప్రవేశించడాన్ని మీ సంఘం నిరసించింది. ఎందుకు అలా ప్రవేశించాల్సివచ్చింది? గదులు ఆకాశాన్నంటేట్లుచేసి, సరుకు దొరకకుండా మాయంచేసినందుకు కాదాళ్ళ రజనులకు బట్టలుఉతకాలంటే నూడా కావలసిన వస్తువులు దొరకడంలేదే! నేను సామాన్యుడను. కనుక సామాన్యప్రజలు నాకు సన్నిహితులు వారి అవసరాలు గమనించాలి."

"దిగుమతుల కోటాలు పెంచడం సాధ్యమయ్యే పనిగాదు. ఇప్పటిపరిస్థితుల్లో ఏమార్పులు తెచ్చినా ప్రజలు, ప్రభుత్వముకూడా చిక్కుల్లో పడతారు. బ్లీచింగ్ పౌడరు తాత్కాలిక దిగుమతికి ఏదయినా పథకం రూపొందించి సమర్పించండి."

కార్టూన్ చిత్రాల నిర్మాణం

ప్రత్యేకయూనిట్ ఏర్పాటు కెస్కర్ వివరణ

బొంబాయి, మే 2: కార్టూన్ చిత్రాల నిర్మాణానికి ఫిల్మ్సు డివిజన్ ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పింది. మొదటి కార్టూన్ చిత్రం ఇప్పుడు నిర్మాణంలో ఉన్నది. ఇది రంగు చిత్రం. దీనికి ఆధారం ఒక జాతక కథ.

సమాచార మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడు కార్టూన్ ఫిల్మ్ యూనిట్‌కు చెందిన కళాకారులు రచించిన చిత్రాల ప్రదర్శనకు ప్రారంభం చేస్తూ ఈ విషయాలు చెప్పారు. కార్టూన్ చిత్రాల నిర్మాణంలో ఉత్తమ కళాకారుల పాత్రను శ్రీ కేస్కర్ వివరించారు. ఈ రంగంలో తగిన అభివృద్ధి సాధిస్తున్నామని చెప్పారు.

రైతులకు డా॥ దేశముఖ్ విజ్ఞప్తి

మైసూర్, మే 2: కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖలో మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ ఇవాళ భారత కృషిక్ సమాజ్ సమావేశంలో మాట్లాడుతూ ఈసమాజ్‌లోని సభ్యులు యావన్మంది సహకార సేద్యాన్ని బలపరచాలని కోరిన చోట్లల్లా దీనిని అమలులోకి తేవాలని విజ్ఞప్తిచేశారు. "ఈ సమాజ్‌లో ఒక్కరు కూడా సహకార సేద్యాన్ని వ్యతిరేకిస్తున్నట్లు లేదు. నిజానికి వీరిలో చాలామంది అప్పుడే సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పారు" అని డా. దేశముఖ్ తమ అధ్యక్షోపన్యాసం చెప్పారు.

"నాగపూర్‌లో కాంగ్రెస్ సమావేశమై సహకార సేద్యంగురించి తీర్మానాలు చేసేదాకా భారత కృషిక్ సమాజ్ ఆగలేదు. వాస్తవానికి రెండు సంవత్సరాలకు పూర్వమే సహకార సేద్యం అమలులోకి తేవాలని మనం నిర్ణయించుకున్నాం. "ఈ తీర్మానాలలో ముఖ్యమైనది కొన్ని అమలు జరుగుతూ ఉండటం సంతోషం. జాతీయ వ్యవసాయ సహకార క్రయ విక్రయ సమాఖ్య ఏర్పడి 7 నెలలే అయినా, ఈ కొద్ది పాటికాలంలోనే అది చాలా పనులు చేయగలిగింది" సోవియెట్ రష్యాలోని వినిమయ సహకారుల జాతీయ సంస్థతో లాంఛన ప్రాయంగా ఒక వాణిజ్యఒప్పందం కూడా చేసుకోగలిగింది.

"కృషీవల బ్యాంకు ఏర్పాటుకు సంబంధించిన ఇంకో ముఖ్యమైన తీర్మానం అమలు జరగవలసి ఉంది అన్ని విషయాలు జాగ్రత్తగా ఆలోచించిగాని ఈ తీర్మానాన్ని అమలు జరుపలేము. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన సమస్యలలో నిమగ్నమై ఉన్నాయి. మీలో ప్రతి ఒక్కరు ఈలక్ష్యం సరిగా నెరవేరడానికి కష్టపడి పనిచేయాల్సి ఉంటుంది."

భారతీ కృషిక్ సమాజ్ అన్యోన్యప్రపంచ వ్యవసాయ సంస్థ డిసెంబరులో జరుగుతుందని దేశముఖ్ చెప్పారు.

రష్యా-యుగోస్లావ్ సంబంధాలు

టిటోకు క్రుష్చేవ్ సందేశం

బెల్‌గ్రేడ్, మే 2: రష్యా, యుగోస్లావియాల మధ్య సంబంధాలు బాగుపడి, పోటీజంకు, ప్రపంచ శాంతికి దోహదం చేకూరుతుందని తాము ఆశిస్తున్నట్లు రష్యా ప్రధాని శ్రీ క్రుష్చేవ్, యుగోస్లావ్ అధ్యక్షుడు శ్రీ టిటోకు ఒక సందేశం పంపించారు.

శ్రీ క్రుష్చేవ్ జన్మదినం నాడు శ్రీ టిటోకు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని పంపారు. దానికి ఇది ప్రత్యుత్తరంగా వచ్చింది.

గంగుబూడి అగ్రహారంలో 200 ఇండ్లు దగ్ధం

కంగుబూడి, మే 1: కృష్ణాజిల్లా కోటలూకా గంగుబూడి అగ్రహారంలో గత నెల 28 ఉదయం అగ్ని ప్రమాదానికి 200 ఇండ్లు గురియైనవి. నష్టం సుమారు రు 60 వేలుంటుంది. ప్రజలు నిలువ నీడలేక అల్లాడుతున్నారు. దాదాపు గ్రామమంతా దగ్ధమైంది.

మరాఠీ ప్రాంతాల విలీనానికి ఉద్యమం

బొంబాయి, మే 2: పెనూరులోని మరాఠీ ప్రాంతాలు బొంబాయిలో విలీనం చేయాలని కోరుతూ పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించాలని సంయుక్త మహారాష్ట్ర సమితి సరిహద్దు సంఘం నిశ్చయించింది. సుమారు 160 సరిహద్దు గ్రామాల్లో ఈ ఉద్యమం సాగిస్తారు.

ఇవి తెలుసుకోవటం మంచిది

సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను మంగులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి సవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అందుకు కారణాలు, కలిగే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. వారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం. మీరు చదివి తీరవలసిన పుస్తకం. ఇది క్రింద చెప్పే దొరుకును. మూర్తి & వినాయకం 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే వి. పి. ఖర్చుతోసహా రు. 3-50 లకు మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టు ద్వారా పంపబడును.

SWATTIK

బాగ్దు

క్లాక్ కోల్ వాడేవారికి

మీకు యీ రోజు అవసరమునంతి క్లాక్ కోల్ సప్లయి చేయుగల స్థితిలో మేము యిప్పుడున్నాము. బేగనులు కూడా ప్రస్తుతం లేకగా దొరుకుచున్నవి. గాన యీ అవకాశములను వదలుకోకుండా, తిర్యాత శ్రమపడకుండా మీ అవసరములను యిప్పుడే స్టాకు చేసి పెట్టుకోండి.

ఏలెండు క్లాక్ బొగ్గు టన్ను 1 టికి రు. 39.10; కొత్త గూడెం క్లాక్ బొగ్గు రు. 40.25 కి మద్రాసు చేర ఖరీదగును.

మెహర్ మంజిల్ రెడ్‌హిల్స్, హైదరాబాద్. } సెక్రటరీస్ & ట్రెజరర్స్, సింగరేణి కాలరీస్.కం॥లి॥

బాగ్దు

ప్రకటన

మద్రాసు నగరమునందు

మా నాలుగవ ఆఫీసును

సౌకార్‌పేట

ప్రాంతములో త్వరలో ప్రారంభింప నున్నాము.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,

H. O. మచిలీపట్నం

లఘు పరిశ్రమలవారు

మీ ఫాక్టరీ పేరు రిజిస్టరు చేయించుకోండి

మీపేరు రిజిస్టరుచేయించుకొని ప్రభుత్వంనుండి సాంకేతిక, విక్రయ, ఆర్థిక మొ॥ సహాయాలు పొందండి. శాస్త్రీయ పద్ధతులలో మీ ఫాక్టరీని అభివృద్ధి చేసుకోండి.

మీకు సహాయం చేసేవారు

సాంకేతిక సహాయానికి	లఘుపరిశ్రమల సేవాసంస్థలు (న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి, లూధియానా, కాన్పూరు, గౌహతి, పాట్నా, కటక్, ఇందోరు, తిరువనంతపురం, చెంగల్పూరు, హైదరాబాదు, జయపూర్, శ్రీనగర్)
విక్రయ సదుపాయాలకు	జాతీయ లఘుపరిశ్రమల వ్యవస్థ (న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా)
ఆర్థిక మొ॥ సహాయానికి	రాష్ట్రాలలోని పరిశ్రమలశాఖ డైరెక్టర్లు

రిజిస్ట్రేషను ఫారములకు ఈ క్రిందివారికి వ్రాయండి:

పరిశ్రమలశాఖ డైరెక్టరు లేక మీ రాష్ట్రంలోని జిల్లా పరిశ్రమల ఆఫీసర్లు

DA 59/51

నాణ్యత కావలసినప్పుడు

రైపూర్ వస్తుంది.

MOON & STAR RAJKUL MILLS, AHMEDABAD

SANFORIZED REGISTERED TRADE MARK OF CLUETT PEABODY & CO. INC. U.S.A.

ఓ ప్లస్సు, మెర్సిడైజ్డ్ ప్రింటెడ్ వాయిల్సు లాన్సు

రైపూర్ మిల్స్ లిమిటెడ్

అహమదాబాద్.

మిక్కీ మౌసూ, మిత్రులూ ★ వాల్ట్ డిస్నీ



కనబడడము లేదు

పంబూరి రంగస్వామిశెట్టి కుమారుడు సుబ్బరంగయ్యశెట్టి సుమారు ఒకమాసము నుండి కనబడడములేదు. అతని భార్య పిల్లలు రంగపెట్టుకొని నేలబట్టినారు. వీరి ఆచూకీ తెలిసినవారికి ఒప్పగించిన వారికి రు. 116/-లు బహుమానము యివ్వగలం. అతని బొమ్మ వివరము: ముత్తెల్లి రామకృష్ణయ్యశెట్టి, కొత్తపేట, గ్రానానలం, కర్నూలుజిల్లా.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా మండపేట మునిసిపాలిటీకి యీ దిగువ సామానులు సప్లయిచేయుటకు సీలు వేయబడిన టెండర్లు పదిరు మునిసిపల్ కమీషనరు గారికే వారి ఆఫీసువద్ద ది 11-5-1959 తేది సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి, ఆరోజు సా॥ 5 గం. లకు తెరువబడును. టెండరు పరతులు ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసువద్ద తెలుసుకొనవచ్చును.

ధరావతు

1. స్టేషనరీసామగ్రి సప్లయి చేయుట రు. 25
2. డిఫెక్టివ్ సామానులు సప్లయిచేయుట రు. 25
3. బోరింగ్ పైపులకు స్పేర్ పార్టులను సప్లయిచేయుట రు. 25

మండపేట 27-4-59 } రు. వెంకటరాజు, స్పెషల్ ఆఫీసరు.

సి. పి. డబ్ల్యు. డి. మదరాసు

సి. పి. డబ్ల్యు. డి. మదరాసు ఎవియేషన్ డివిజన్, మదరాసు-16, ఎగ్జిక్యూటివు ఇంజనీరువారు భారతీయులను తరపున 15-5-59 తేది మధ్యాహ్నం 3 గం. లప్పుడు ఈ క్రిందివాటికిగాను సీలు బిడిన టెండర్లు కోరుచున్నారు:

1. వరంగల్లు సివిల్ ఏరోడ్రోంవద్ద వాహనాల నిర్మాణం:
టైప్ I-6 యిళ్ళు-ఖర్చు అంచనా రు 20058/-ధరావతు రు 502/-
2. టైప్ II (ఎ) రకం యిళ్లు-ఖర్చు అంచనా రు 35403/-ధరావతు రు 885/-
3. టైప్ II (బి) రకం యిళ్లు-ఖర్చు అంచనా రు 26084/-ధరావతు రు 652/-

టెండర్లు 15-5-59 తేదీన మధ్యాహ్నం 3-15 గం. తెరుస్తారు. ధరావతు సొమ్ము ట్రెజరీలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియాలోగాని జమకట్టి, చలానారసీదు టెండరుకు జతపరచి పంపాలి. అలాగగాని, నేరుగాగాని ధరావతు సొమ్ము చెల్లించని టెండర్లు ఎప్పటికీ స్వీకరింపబడవు. టెండరు ఫారం 1 కి రు 5 చొ॥ చెల్లించి (వాపసులేదు) 13-5-59 తేదివరకు, పైవారి సుండిగాని, బేగంపేట ఏర్ పోర్టులోని సి. పి. డబ్ల్యు. డి. ఏవియేషన్ సబ్ డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు గారి వద్దనుండి గాని పొందవచ్చును. DA-927 (23)

ధరలు పెరగడానికి జూదం పద్ధతి వ్యాపారమే కారణం

ఫార్వర్డ్‌మార్కెట్లలో పనులు సిగ్గుచేటుగా ఉన్నాయని లాల్‌బహదూర్ హెచ్చరిక

బొంబాయి, మే 2: జూదుకోరు వ్యాపారపు పద్ధతుల వల్ల ఈమధ్య వస్తువుల ధరలు బాగా పెరిగిపోయినాయని, అట్లా ధరలు పెరక్కుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు పడక తప్పదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి నేడు ఫార్వర్డ్ ట్రేడింగు సంఘాల అధ్యక్షుల ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

జరిగిన కొన్ని మాసాలు ఈ 'ఫార్వర్డుమార్కెట్లలో జరిగిన పనులు సిగ్గుచేటుగా జరిగాయనిగూడా అయన ఈ సందర్భంలో వల్లడించేశారు. వేరుశనగ, ఆముదం, మిరియాలు, బెల్లంధరలు పూరికే పెరిగిపోయినాయి. ఈ సరుకులలో ఫ్యూచర్ల ధరలు 12%, 17%, 51%, 17%, వరుసగా పెరిగాయి. అంగువల్ల ఆకాలంలో వాటి కడీ ధరలుగూడా అదేదామాషాలో పెరిగాయి. అంగువల్లనే ప్రభుత్వం కల్పించుకొని, బెల్లము, మిరియాల్ సరుకుల విషయంలో తగుచర్యలను అవలంబించవలసివచ్చింది" అని చెప్పారు.

ఈ సమావేశాన్ని ఫార్వర్డ్ మార్కెట్లసంఘం ఏర్పాటు చేసింది. సభికులు వచ్చినవారికి ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ వాటు స్వాగతంచెప్పారు. ఫార్వర్డుమార్కెట్లు సరియైన వ్యాపారపద్ధతులు చెల్లేట్లు చుడ్డానికి తమ సంఘంచేసిన, చేస్తున్న కృషిని శ్రీ వాటు ఈ సందర్భంలో వివరించారు. తమ పనిలో లోపాలువున్నా, వాటిని సవరించుకొని, పరిస్థితులు బాగుపడేట్లు చూచే అవకాశం లేకపోలేదు" అన్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తమ ప్రసంగంలో ఇంకా ఇల్లా చెప్పారు. "జూదగోరు వ్యాపారపు పద్ధతులవల్ల కాక, మామూలు పద్ధతులవల్ల ధరలు పెరిగితే, ఎవరు ఏమీ అనుకోవలసిందే వుండదు. కాని ఈ ధరలు అల్లా పెరగడంలేదు. కృత్రిమంగా పెరుగుతున్నాయి. ఇందువల్ల దేశం ఎగుమతి వ్యాపారము, దాన్ని పెంపొందించడానికి కల్పిస్తున్న రాయితీలు అన్నీ వ్యర్థం అయిపోతున్నాయి. దేశం కష్టంలో వుండగా ఇటువంటి పనులు చేయడం అసహ్యంగా వుంటుంది. తెలియక ఈ పనులను వర్తకులు చేస్తున్నారనడానికి వీల్లేదు. ఈ 'గురాబారాలను మానుకునే బాధ్యత వర్తకులమీదవుంది. వాటిని మన్నించే బాధ్యత ఫార్వర్డ్ మార్కెట్ల సంఘంమీద వుంది."

విదేశవాణిజ్యంఫిబ్రవరినెల వివరాలు

కలకత్తా, ఏప్రిల్ 30: సముద్ర మార్గాన, భూమార్గాన, వాయుమార్గాన ప్రభుత్వపరంగానూ, ప్రయివేటుగానూ భారతదేశం 1959 ఫిబ్రవరినెలలో జరిపిన విదేశీ వ్యాపారం తాత్కాలిక వివరాలు కలకత్తాలోని వాణిజ్య సమాచార గణాంకశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

వాణిజ్యం (పాకిస్థాన్, నేపాలు, టిబెట్, సిక్కిం, భూటాన్ లతో భూమార్గాన జరిపిన వాణిజ్యం మినహాగా), ఎగుమతులు, రు. 42.66 కోట్లు, తిరిగి ఎగుమతులు. రు25 లక్షలు. దిగుమతులు రు. 59.79 కోట్లు, మొత్తం వ్యాపారం రు. 102.69 కోట్లు. దేశమతుకు సంబంధించిన అంకెలలో ఎర్రబాట్లు జరగవల్సివున్న ప్రభుత్వ స్టాక్సు విలువ చేరలేదు.

ఖజానా: కరెన్సీనోట్ల ఎగుమతి (తిరిగి ఎగుమతులతోసహా), రు. 21.12 కోట్లు, బంగారు రు. 1 లక్షం. ప్రస్తుతపు నాణెములు బంగారు నాణెములు మినహాగా, నెప్పుకోదగినన్ని లేవు.

వ్యాపార శేషం:—దిగుమతుల విషయములో పైన పేర్కొన్న అంకెల పరిమితులకు లోబడి, మొత్తం ఎగుమతులూ, (తిరిగి ఎగుమతులతోసహా) బంగారాల విలువ దిగుమతుల విలువకంటె రు 16.91 కోట్లు తక్కువ.

పోలెండు విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ డబ్ల్యు. ట్రాంపెట్‌నిస్కీ యీ మధ్యాహ్నం పెంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని దర్శించారు. ఆ ఫ్యాక్టరీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు శ్రీ కె. స్వరూప్ రానంగును, ఉపఆర్థిక సలహాదారు శ్రీ యం. సుందరరావ్ అతిథికి స్వాగతం చెప్పి, ఫ్యాక్టరీలోని అన్ని భాగాలను చూపారు. ఈ ఫ్యాక్టరీ చక్కని ఏర్పాట్లు గలిగివున్నదని, పోలెండు విదేశీ వాణిజ్య మంత్రి ప్రశంసించారు.

నాగార్జునకొండవద్ద క్రీడాంగణం

త్రివర్ణకాలలో జయంటపడ్డదని శ్రీ కబీర్ వెలడి

న్యూఢిల్లీ, మే 1: ఆంధ్రప్రదేశ్‌లోని చరిత్రాత్మకమైన నాగార్జునకొండ ప్రాంతంలో యిటవల జరిగిన త్రివర్ణకాలలో ఒక క్రీడాంగణమును పోలినకట్టడం బయటపడింది. అది చతురశ్రాకారంలో నాలుగు వైపుల ఇటుకగోడలు, ఇటుకలతో నిర్మించిన స్నానపాన పంక్తులుకలిగివున్నది. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోక్‌సభలో శ్రీ హెచ్. యన్. ముఖర్జీ, శ్రీ ప్రభాత్ కార్‌ల ప్రశ్నకు ఏప్రిల్ 29 వ తేదీన యిచ్చిన సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు.

నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం ఫలితంగా ఆ ప్రాంతం మునిగిపోతున్నందున అక్కడి చారిత్రిక సంపద పరిరక్షణకు ప్రభుత్వం ఏ చర్యలను తలపెట్టిన దన్న ప్రశ్నకు సమాధానం చెపుతూ, ఆ కట్టడంయొక్క భారీ నమూనా తయారు చేయగలరనీ, చాల క్షీణదశలో వున్నందున కట్టడాన్ని కొండపైనగల మ్యూజియంకు తరలించడానికి వీలు లేదనికూడ మంత్రి సమాధానం చెప్పారు.

372 పేలటన్నుల బియ్యం కొనుగోళ్లు

న్యూఢిల్లీ, మే 1: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1958 నవంబరు 1 వ తేదీనుంచి 1959 ఫిబ్రవరి 15 వ తేదీ వరకూ 3.72 లక్షల టన్నులబియ్యాన్ని ఖరీదుచేశాయి. ప్రభుత్వం బియ్యాన్ని కొనడంవల్ల రైతుకు గిట్టుబాటు ధర లభించడం, బాగా మిగులు ప్రాంతాలలో అట్టి కొనుగోళ్ళవల్ల చేసే నిలువల బియ్యం కొరతిగావున్న కాలంలో ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వానికి లోడ్పడడం జరుగుతున్నది. ప్రభుత్వం రైతులవద్దనుంచి నేరుగా ఖరీదుచేసే సరుకుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను చెల్లిస్తున్నారు. కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి యివాళ లోక్‌సభలో శ్రీ విభూతి మిశ్రా ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. వివిధ రాష్ట్రాలలోని ప్రస్తుతం బియ్యంధాన్యాన్ని కొనుగోలు ధరలను వివరించేజాబితాను మంత్రి సభ్యులను అందచేశారు.

డి. ఐ. జి. గ ప్రమోటు అయిన నగర పోలీసు డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ బి. ఆర్. మాల్‌హోత్రా గారు వారం 1 వ తేదీ సాయంత్రం నగర పోలీసుకమిషనర్ కార్యాలయంవద్ద సిబ్బంది, మోటారు వాహనాలశాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టుకమిషనరు వీరగు [illegible] ఘనంగా సత్కరించారు. [illegible] మిత్రులయారు.

నిజాంస్టేట్ రైల్వే లాభాల పంపిణీ

సాలార్‌జంగ్ ప్రభృతుల దావా కట్టివేత

హైదరాబాదు, మే 1: మాజీ నిజాం స్టేట్ రైల్వేలో తమ తాలూకు వాటాలకుగాను దాదాపు రు 2 కోట్లు లాభం రావలసి వుందంటూ హైదరాబాదు ప్రభుత్వ మాజీప్రధాని (కీ, శే) నవాబ్ సాలార్‌జంగ్, రాజా ధనరాజ్ గిరిజీ, పన్నాలాల్ పిట్టీ, మరో 19 మంది 1947 లో వేసినదావాను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కొట్టివేశారు.

1874 అక్టోబరు 9 నుంచి హైదరాబాదు-వాడీ రైలుమార్గం ప్రారంభించారు. అప్పట్నుంచి లెక్కకట్టి విరంతా ఈ దావా వేసి వున్నారు. 1937 లో నిజాం ఇచ్చివున్న ఫర్మాన్ ప్రకారం 5 శాతం వడ్డీగాక, అదనపు లాభాలలో కొంత సొమ్మును ఒక ప్రత్యేక నిష్పత్తిలో పంచివున్నారని, ఈ ఫర్మానా నిజాం నవాబ్ ఇచ్చివున్నందున అదే అంతిమ నిర్ణయమై పోయిందని, ఇక తిరగదోడటానికి వీలు లేదని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. 1883 లో క్రిటెడ్ కంపెనికి జరిగిన అమ్మకం, 1930 లో తిరిగి హైదరాబాదు ప్రభుత్వానికి జరిగినఅమ్మకం, పిటిటో ఇప్పుడు దావా వేసిన వారికి సంబంధంలేదని, వీరు కేవలం సర్టిఫికెట్లు కలిగిన వాటాదారులు మాత్రమేనని తీర్పులో వివరించారు.

ఒంగోలులో పనులకు రు. 40 వేలు

పురపాలక సంఘంచే అంచనాల మంజూరు

ఒంగోలు, ఏప్రిల్ 30: పట్టణంలోని వివిధవార్డులలో పనులకు రు. 40 వేల అంచనాలను పురపాలక సంఘం నేటి ఉదయం సమావేశంలో ఆమోదించింది. శ్రీ ఎస్. సీతారామయ్య వాయుగు అధ్యక్షతన వహించారు. పైన వివరించిన అంచనాల మంజూరుకు శ్రీ ఎల్. శేషగిరిరావు అనుమతి తెలియజేశారు. (స్వ. వి.)

క్రీడారంగం

మట్సూరాపై కృష్ణన్, కుమార్‌పై కామోల గెలుపు

తూర్పు మండల డేవిస్‌కప్ టెన్నిస్ సెమిఫైనల్ ఫలితాలు

టోక్యో, మే 2: తూర్పు మండల డేవిస్‌కప్ టెన్నిస్ సెమిఫైనల్ ఇవాళ ప్రారంభమయ్యాయి. ఒక సింగిల్స్ పోటీలో భారతదేశం, మరో సింగిల్స్ పోటీలో జపాన్ విజయం సాధించాయి.

మొదటి పోటీలో భారతి ఛాంపియన్ శ్రీ ఆర్. కృష్ణన్, గ్రైట్ పెట్టలో 6-2, 6-4, 6-4 తేడాతో మట్సూరాపై, మరోపోటీలో జపాన్ ఆటగాడు కామో 3-6, 6-1, 0-6, 6-8 తేడాతో కుమార్‌ను ఓడించారు.

ఈ ఆటలను దాదాపు 10 వేల జనం వచ్చి చూచారు. వచ్చినవారిలో చక్రవర్తి చిన్నకుమార్తె సూగా, భారత రాయబారి సి. పి. ఎన్. సింగ్ వున్నారు.

రేపు కృష్ణన్, కుమార్‌లు, మియాగి షిచాతాలతో డబుల్స్ ఆడుతారు.

తాతా జట్టుపై సెంట్రల్ రైల్వే గెలుపు

బొంబాయి, మే 2: గోల్డ్‌కప్ హాకీ టూర్నమెంటులో సెంట్రల్ రైల్వే జట్టు తాతా స్పోర్ట్స్ క్లబ్బును ఓడించి ఫైనల్ లో ప్రవేశించారు. రైల్వేజట్టు రెండుగోలులు చేయగా, తాతా స్పోర్ట్స్ క్లబ్బు ఒక్క గోలు కూడా చేయలేదు.

తాతా స్పోర్ట్స్ క్లబ్బు బొంబాయి లీగ్ ఛాంపియన్లు.

రేపు సాయంత్రం రైల్వే టీము పంజాబ్ పోలీసులతో ఆడుతుంది.

ఇవాళ ఆటలో సెంట్రల్ రైల్వే జట్టు గెలవటం, వాళ్లి ప్రతిభకు తగ్గట్టుగానే ఉంది. తాతాజట్టు వాళ్లి సామర్థ్యానికి తగ్గట్లుగాలేదు. మొత్తంమీద ఈ పోటీ ఏకోచప్పగానే కన్పించింది.

మోహన్‌బగన్ ఓటమి

కలకత్తా, మే 2: డెయిలీకప్ హాకీ టూర్నమెంటుపోటీలో కిర్బీ ఇంజినీరింగ్ జట్టు మోహన్‌బగన్ జట్టునుఓడించింది.

జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాయదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీత పైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

స్థలము	తేదీ	వేళ	అడ్రసు
నెల్లూరు	6	ఉ॥ 9-11	అజంతా హోటల్, బ్రాడ్‌పేట.
సికిందరాబాద్	8	ఉ॥ 9-12	తాజ్ మహల్ హోటల్, సరోజినీదేవిరోడ్.
హైదరాబాద్	9	ఉ॥ 9-12	న్యూతాజ్ మహల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్, ఓల్డ్ ఇండియా కాఫీ హౌస్, రెసిడెన్సీరోడ్.
తెనాలి	12	ఉ॥ 9-11	కన్యకాపరమేశ్వరి సత్రం.
గుంటూరు	14	ఉ॥ 9-11	మెసర్సు మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16	ఉ॥ 9-11	మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్.
రాజమండ్రి	19	ఉ॥ 9-11	మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాంకు కంపెనీ వీధిలో, నం/101 ఇన్నీస్‌పేట.
భీమవరం	20	ఉ॥ 9-11	మెసర్సు ప్రసాద్ సన్సు సరకం, కెమిస్ట్సు,
జంషెడ్‌పూర్	15	ఉ॥ 9-11 సా॥ 4-6	సిటీ కెమిస్ట్సు, సాక్‌చి.
ఖరగ్‌పూరు	4	ఉ॥ 9-11 సా॥ 3-5	మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగిస్ట్సు: ఎన్. టి. ఇ. 165, రైల్వే మార్కెటు.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,
బ్రాంచీలు: 17/283-హిందీవీధి, గాంధీనగర్, బకింగ్ హాంపేట పోస్టు, విజయవాడ-2. * ఓరుగంటివారివీధి, విజయనగరంసిటీ. * 132/1, మహాత్మాగాంధీ రోడ్, కలకత్తా.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువారి అధికారము పొందిన పూర్తి రైలు బండి

శ్రీ రంగా కిసాన్ యాత్రా స్పెషల్

బదరి, బ్రహ్మకపాలము, కాశ్మీరు, ద్వారక, సౌరాష్ట్రములతో సంపూర్ణ ఉత్తరదేశయాత్ర

7500 మైళ్లు

65 దినములు

గమనిక: రైల్వేవారి ఇబ్బందులను, పెద్దలైనవారి సలహాలను పురస్కరించుకొని 25-4-1959 న బయలుదేరవలసిన యాత్రా స్పెషలు లోగడ ప్రకటించినట్లు 5-5-59 న గాక 14-5-1959 న బయలుదేరుటకు నిర్ణయించబడినది.

కాన ఇదివరకే యాత్ర నిమిత్తము మాకు అడ్వాన్సు చెల్లించినవారు, ఇకముందు అడ్వాన్సు చెల్లించి యాత్రలో పాల్గొనగోరువారు మమ్ములను దయతో క్షమించగలందులకు మిక్కిలి ప్రార్థించుచున్నాము. బండి గుంటూరునుండి 14-5-59 న మధ్యాహ్నము ఒంటి గంటకు బయలుదేరును.

రైలు, ముఖ్యనగరములలో బస్సుఛార్జీలు, రెండు పూటల కాఫీ, భోజన సౌకర్యముల క్రింద మనిషి ఒకరికి రు. 440/-లు మాత్రము.

యాత్రలో పాల్గొన గోరువారు రు. 50/-లు అడ్వాన్సు చెల్లించి వెంటనే సీటు రిజర్వు చేసుకొనవలయును.

యన్. గురునాథం, డిప్యూటీ ఆర్గనైజరు. } రైలుపేట, గుంటూరు. } యన్. వీరాచారి ఆర్గనైజరు.

దేశమంతటా మేదినోత్సవాలు

భారతశ్రామికులతరఫున ప్రపంచ కార్మికులకు నందా శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మే 1: కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, నేడు మే దినోత్సవ సందర్భంలో, భారత శ్రామికవర్గాల తరఫున, ప్రపంచ దేశాల కార్మికులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి యీ ఉత్సవాలు, దేశంలోని వివిధపారిశ్రామిక కేంద్రాలలోను, అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఫ్యాక్టరీ కార్మికులకు జీతంమీద సెలవు యిచ్చారు.

ఆకాశవాణి విదేశీ కార్యక్రమ ప్రసారాల్లో ప్రసంగిస్తూ శ్రీ నందా యింకా యీ విధంగా అన్నారు! "దేశానికి స్వాతంత్ర్యం లభించిన కొత్తల్లో మన వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ పరమ ప్రాచీనమైనదిగా ఉండేది. మన అంగబలము, యింకా యితరవస్తు సంపత్తి అమేయమైనవి. ఆ వ్యవస్థ, యీ సమస్త సంపత్తిని బంధించి వేసింది. యుద్ధం, భారతదేశాన్ని ఎడాపెడా కొట్టటంవల్ల-మన ఆర్థిక వ్యవస్థ బాగా చితికిపోయింది. ఈ పరిస్థితిమూలంగా అప్పటికే ఎంతో నికృష్టజీవితం గడుపుతున్న శ్రామిక వర్గాలు మరీ అణగారిపోయాయి. దీని వల్ల దేశం నలుమూలలా అసంతృప్తి ప్రబలి ఆకురుకు 1947 నాటి పారిశ్రామిక సంఘర్షణకు దారితీసింది. ప్రభుత్వం, యీ పరిస్థితినంతా గమనించి, కార్మికులపట్ల సానుభూతి, సామరస్యాలను ప్రదర్శించింది. అలాంటి పరిస్థితులలో కార్మికులు ఓర్పువహించాలని కోరుతూ, న్యాయమైన వేతనాలిచ్చి న్యాయంగా వ్యవహరిస్తున్నంగుకు ప్రతిఫలంగా కార్మికులు గూడా కొంత త్యాగంచేయాలని ప్రభుత్వం కోరింది. కార్మికులు యీ విజ్ఞప్తిని సుహృద్భావంతోను సామరస్యంతోను స్వీకరించి, మూడేళ్ళ పాటు శ్రామిక శాంతి ఒడంబడికకు అంగీకరించారు. నిర్మాణాత్మకమైన సహకారభావంతో వీరు అభివృద్ధి కృషికి ఉపక్రమించారు. ఇది కొన్ని చిన్న చిన్న దెబ్బలు తిన్నప్పటికీ కాల పరీక్షకు తట్టుకొని నిలువగలిగింది.

పరిఅయినటువంటి శ్రమిక గనుక యిచ్చేటట్లయితే, భారతి కార్మికులు ప్రపంచంలోని ఏ శ్రమికుల్కు పని వారితో అయినప్పటికీ దీటుగా ఉంటారని స్పష్టం అయింది.

ఈ పక్షకాలు యింకా యివన్నీగూడా, ఉత్పత్తి విషయంలో మంచి ఫలితాలకు దారితీశాయి. మొత్తం ఉత్పత్తి బాగా పెరిగిపోయింది, కార్మికులు ఎక్కువ ఉత్పత్తిచేయాలన్న కోరిక [illegible] కార్మికుల [illegible] కాలానికి ప్రతిఫలంగా, ప్రభుత్వంగూడా, వారి దుర్దశను కొంతైనా తొలగించటానికి ఎదో కొంతచేయాలిగింది.

జంటనగరాలలో మేదినోత్సవాలు

హైదరాబాదు, మే 1: మే దినోత్సవ సందర్భంలో జంటనగరాల కార్మికులు సుమారు లక్షమంది అతి వేడుకగా నేడు పూరేగింపులు, సభలు జరుపుకున్నారు. జాతీయ కార్మిక కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సభలో మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రసంగించారు. శ్రీ యం. ఎ. రషీద్ అధ్యక్షతవహించారు.

కమ్యూనిస్టు నాయకత్వాన గల ఆంధ్రప్రదేశ్ కార్మిక కాంగ్రెసు ఆధ్వర్యాన శ్రీ కె. యల్. మహేంద్ర అధ్యక్షతన మరోసభ జరిగింది. హింద్ మజ్దూర్ సభ ఆధ్వర్యాన జరిగిన సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ బి. యస్. మహదేవ్ సింగ్ ప్రసంగిస్తూ కార్మికులు రాజకీయ విభేదాలుమాని ఐక్యతతో మెలగాలని కోరారు.

ఢిల్లీలో మేదినోత్సవాలు

మే దినోత్సవాల సందర్భంలో నేటి సాయంత్రం, రాజధాని నగరంలోని కార్మిక సంఘాలు పెద్ద ఊరేగింపు జరిపాయి.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల యూనియన్, ఢిల్లీ రవాణా కార్మికుల యూనియన్ మొదలైన వందపైచిలుకు కార్మిక సంఘాలు యిందులో పాల్గొన్నాయి.

కలకత్తాలో

కలకత్తా, మే 1: అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుల పిలుపును పురస్కరించుకొని, రాష్ట్రంలోని మొత్తం 10 లక్షలమంది కార్మికులు నేడు, దాదాపు నాలుగు గంటలసేపు క్రమశిక్షణతో కూడిన ఊరేగింపులు నిర్వహించారు. సభలు జరిపారు.

నేను నాట్యపోటీలో మొదటి బహుమతి గెలిచాను
బోర్న్-వీటాకు ధన్యవాదాలు

నేను నాట్యమును వృత్తిగా నియమించుకొనే తరంపుతో భరత నాట్యం నేర్చుకొన ప్రారంభించాను. కాని బలహీనంవల్ల వీరనంగా నుండుటచేత సాధిక చేయలేక పోయేవాడను. ఆ సమయంలో మా గురువుగారు బలంకోసం బోర్న్-వీటా సేవించమని నాకు సలహా యిచ్చారు. అట్లుచేయుట వల్ల నేను మరల ఎక్కువ బలమును, శక్తిని పొంది ప్రతి రోజూ దాదాపు సేపు సాధిక చేయగలిగాను. తరువాత నేను నాట్య పోటీలో పాల్గొని మొదటి బహుమతిని గెలిచాను. బోర్న్-వీటాకు ధన్యవాదాలు.

కనబడడము లేదు

పంబూరి రంగస్వామిశెట్టి కుమారుడు సుబ్బరంగయ్యశెట్టి సుమారు ఒకమాసము నుండి కనబడడములేదు. అతని భార్య పిల్లలు రంగపెట్టుకొని నేలబట్టినారు. వీరి ఆచూకీ తెలిసినవారికి ఒప్పగించిన వారికి రు. 116/-లు బహుమానము యివ్వగలం. అతని బొమ్మ వివరము: ముత్తెల్లి రామకృష్ణయ్యశెట్టి, కొత్తపేట, గ్రానానలం, కర్నూలుజిల్లా.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా మండపేట మునిసిపాలిటీకి యీ దిగువ సామానులు సప్లయిచేయుటకు సీలు వేయబడిన టెండర్లు పదిరు మునిసిపల్ కమీషనరు గారికే వారి ఆఫీసువద్ద ది 11-5-1959 తేది సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి, ఆరోజు సా॥ 5 గం. లకు తెరువబడును. టెండరు పరతులు ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసువద్ద తెలుసుకొనవచ్చును.

ధరావతు

1. స్టేషనరీసామగ్రి సప్లయి చేయుట రు. 25
2. డిఫెక్టివ్ సామానులు సప్లయిచేయుట రు. 25
3. బోరింగ్ పైపులకు స్పేర్ పార్టులను సప్లయిచేయుట రు. 25

మండపేట 27-4-59 } రు. వెంకటరాజు, స్పెషల్ ఆఫీసరు.

సి. పి. డబ్ల్యు. డి. మదరాసు

సి. పి. డబ్ల్యు. డి. మదరాసు ఎవియేషన్ డివిజన్, మదరాసు-16, ఎగ్జిక్యూటివు ఇంజనీరువారు భారతీయులను తరపున 15-5-59 తేది మధ్యాహ్నం 3 గం. లప్పుడు ఈ క్రిందివాటికిగాను సీలు బిడిన టెండర్లు కోరుచున్నారు:

1. వరంగల్లు సివిల్ ఏరోడ్రోంవద్ద వాహనాల నిర్మాణం:
టైప్ I-6 యిళ్ళు-ఖర్చు అంచనా రు 20058/-ధరావతు రు 502/-
2. టైప్ II (ఎ) రకం యిళ్లు-ఖర్చు అంచనా రు 35403/-ధరావతు రు 885/-
3. టైప్ II (బి) రకం యిళ్లు-ఖర్చు అంచనా రు 26084/-ధరావతు రు 652/-

టెండర్లు 15-5-59 తేదీన మధ్యాహ్నం 3-15 గం. తెరుస్తారు. ధరావతు సొమ్ము ట్రెజరీలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియాలోగాని జమకట్టి, చలానారసీదు టెండరుకు జతపరచి పంపాలి. అలాగగాని, నేరుగాగాని ధరావతు సొమ్ము చెల్లించని టెండర్లు ఎప్పటికీ స్వీకరింపబడవు. టెండరు ఫారం 1 కి రు 5 చొ॥ చెల్లించి (వాపసులేదు) 13-5-59 తేదివరకు, పైవారి సుండిగాని, బేగంపేట ఏర్ పోర్టులోని సి. పి. డబ్ల్యు. డి. ఏవియేషన్ సబ్ డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు గారి వద్దనుండి గాని పొందవచ్చును. DA-927 (23)

చుండూరు పంచాయితీ (తెనాలి తాలూకా)

టెండరు నోటీసు

చుండూరు పంచాయితీ ఏరియాలో అనగా చుండూరు గ్రామములో యున్న, శివారు కొర్యూరువారిపాలెం గ్రామంలోయున్న మంచినీటికొరకు 4 (నాలుగు) పంపులు వేయించుటకు బోరింగుకోసి, పైపులు దింపుటకున్ను, అందుకు అవసరమగు పంపుసెట్లు సామాగ్రి సప్లయిచేయుటకున్ను, ఊడ్పు చెత్తిబండి సప్లయిచేయుటకున్ను, సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారి పలుకగాని లేక వారిచే అధికారము పొందినవారిపలుకగాని 15-5-1959 తేదీ సాయంత్రము 3 00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు దాఖలుచేసుకోబడును. ప్రతి టెండరుదారు యీ క్రింద తెలిపిన మొత్తములను టెండరు డిపాజిట్ క్రింద ఆఫీసులో చెల్లించవలెను. వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

వరుస నెం.	వివరము	చెల్లించవలసిన డిపాజిట్.
1.	బోరింగ్ కోసిపైపులు దింపుటకు	రు. 50/-
2.	జి. ఐ. పైపులు మరియు స్పేర్ పార్ట్సు (నీటి పంపులకు) సప్లయి చేయుట	రు. 50/-
3.	ఊడ్పు చెత్తిబండి సప్లయి చేయుట	రు. 20/-

పంచాయితీ ఆఫీసు, చుండూరు, 29-4-59. } (సం) యస్. పార్థసారథి. ఎగ్జిక్యూటివ్, ఆఫీసర్.

ది గుంటూరు మార్కెటు కమిటి, గుంటూరు

టెండరు నోటీసు

14-